


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 25 | బుధవారం 29, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02


Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## మహిళా రిజర్వేషన్ అమలుకు

# కట్టుబడి ఉన్నాం

### -ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 28 :పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదాన్ని అడ్డుకున్నారని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే వంటి ప్రతిపక్ష పార్టీలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి తాము ఎంతగానో ప్రయత్నించామని తెలిపారు.కాంగ్రెస్, ఎస్పీ, తృణమూల్ వంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయం వల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా



ఆగిపోయిందని విమర్శించారు. మహిళలు అభివృద్ధి చెందడం, అసెంబ్లీ, పార్లమెంటులకు రావడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని వ్యాఖ్యానించారు.

2 లో

## ఒకసారి చేతులు కలిపితే

# పూర్తి బాధ్యత మాదే

### మంత్రి నారా లోకేష్

విశాఖ ఏప్రిల్ 28: విశాఖపట్నం కేంద్రంగా భారతదేశ డిజిటల్ ప్రగతిలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని, ఇది కేవలం గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైన మలుపు అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్‌లో మంగళవారం జరిగిన 'భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా, విశాఖ అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను ఆయన స్పష్టంగా వివరించారు. పెట్టుబడుల విషయంలో ఎంవోయూలపై కాకుండా, షేక్ హ్యాండ్‌లపై నమ్మకం ఉంచుతామని, ఒకసారి చేతులు కలిపితే ఆ ప్రాజెక్టును తమదిగా భావించి పూర్తి బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ఏపీ, విశాఖలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ





సమావేశంలో గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలేతో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. "దశాబ్దాలుగా దేశ ఖనిజ సంపదను

2 లో

## డీజిల్, పెట్రోల్ వాహనాలకు

# భవిష్యత్తు లేదు

### -కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 28 : డీజిల్, పెట్రోల్ వాహనాలకు భవిష్యత్తు లేదని, శిలాజ ఇంధన ఆధారిత రవాణా నుంచి త్వరగా బయటపడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. మంగళవారం జరిగిన బస్ వరల్డ్ ఇండియా 2026 కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మన దేశంలో ప్రజారవాణా వ్యవస్థలో శిలాజ ఇంధనాలకు భవిష్యత్తు లేదని అన్నారు. హైడ్రోజన్, ఇథనాల్, సీఎన్జీ, ఎల్ఎన్జీ, ఎలక్ట్రిక్ వాహనాల వైపు మారాలని సూచించారు. భౌగోళిక రాజకీయ అస్థిరతల కారణంగా చమురు సరఫరా

2 లో

## శుక్రాచార్యుడు ఫాంహౌస్‌లో

# పడుకున్నాడు

### - మారీచుడు-సుబాహుడు
### - జనంలో తిరుగుతున్నారు: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 28 :శుక్రాచార్యుడు ఫాంహౌస్‌లో పడుకున్నాడు. మారీచుడు-సుబాహుడు జనంలో తిరుగుతున్నారు అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ప్రజలను భాగస్వాములను చేస్తూ ఫ్యూచర్ సిటీని అధునాతన నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం

2 లో




# సంపాదకీయం

## భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !

రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్దం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్దతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత

గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్దమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యా యని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మహ్యా పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

## 21 ఏళ్ల తర్వాత గ్రామదేవతకు జాతర

నెల్లూరు ఏప్రిల్ 28 : ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలో మే 5, 6, 7 తేదీల్లో పోలేరమ్మ జాతర 21 ఏళ్ల తర్వాత జరుగుతుంది అని సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అన్నారు ఈజాతరకు గ్రామస్తులు భారీ ఏర్పాట్లతో నిర్వహిస్తున్నారు అని అన్నారు. జాతర విజయవంతంగా సాగేందుకు నెల్లూరు ఆర్ అండ్ బీ అతిథిగృహంలో అన్ని శాఖల అధికారులతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిసమీక్ష నిర్వహించి నారు ఈసందర్భంగా అయన వారితో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు గ్రామస్తులతో సమన్వయం చేసుకుని ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సూచన చేసారు వేలాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించాలి అని అన్నారు విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు ప్రయాణికుల రద్దీకి అనుగుణం నెల్లూరు -కృష్ణపట్నం మధ్య అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలి అని అన్నారు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలి అని అన్నారు ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలి అని భక్తుల అవసరాలకు తగ్గట్టుగా తాగునీరు అందుబాటులో ఉంచాలి అని అన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలి అని అన్నారు మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచుకోవాలి అని అన్నారు ..సమావేశం అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శుక్రాచార్యుడు ఫాంహౌస్‌లో పడుకున్నాడు

రేవంత్ రెడ్డి అన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే సిటీ నిర్మాణం సాధ్యమవుతుందని సీపీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో స్పష్టం చేశారు. ఈ నగరం భావితరాలకు వరంగా మారుతుందని పేర్కొన్నారు. అయితే, ఫ్యూచర్ సిటీ నిర్మాణం అంత సులభం కాదని వివరించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు. కొంత మంది ఫ్యూచర్ సిటీ నిర్మాణం విషయంలో తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని రేవంత్ అన్నారు. "మీరు ఏడుస్తూనే ఉండండి.. నేను చేసుకుంటూ పోతూనే ఉంటా" అంటూ తనదైన శైలిలో ప్రతిపక్షాలకు చురకలు అంటించారు. శుక్రాచార్యుడు ఫాంహౌస్ లో పడుకున్నాడని, మారీచుడు, సుబాహుడు జనంలో తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఉద్దేశించి అన్నారు. టోక్యో, సియోల్, సింగపూర్ వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని నిర్మించడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా రోడ్లు సహా అన్ని మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా జూన్ 2లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు రాష్ట్రానికే తలమానికం అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ సేవలు ప్రపంచవ్యాప్తంగా అందాయని తెలిపారు. ఐటీ, డిఫెన్స్, ఫార్మా ఎగుమతుల్లో నగరం చాలా అభివృద్ధి చెందిందన్నారు. రానున్న రోజుల్లో భాగ్యనగరానికి మరిన్ని పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కోసం రైతులు భూములిచ్చి సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. అందరికీ కచ్చితంగా పరిహారం అందిస్తామన్నారు. అధికారులు వారికి వివరించి నచ్చజెప్పాలన్నారు. అప్పుడే ప్రపంచస్థాయి నగరానికి పునాదులు పడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పూర్తయితే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 70-80 కి.మీ దూరం తగ్గుతుందన్నారు. కేంద్రం తీసుకురానున్న ఏడు హైస్పీడ్ రైళ్లలో మూడు రాష్ట్రం నుంచి వెళుతున్నాయని సీఎం తెలిపారు. బెంగళూరు నుంచి హైదరాబాద్, శంషాబాద్ నుంచి ముంబై, శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయని పేర్కొన్నారు.

## డీజిల్, పెట్రోల్ వాహనాలకు భవిష్యత్తు లేదు

గొలుసులో ఆందోళనలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో, ప్రత్యామ్నాయం చూడాలనే చర్చ సాగుతోంది. ఇలాంటి తరుణంలో గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. బయోఫ్యూయల్ వంటి స్వదేశీ, స్వచ్ఛమైన ఇంధనాల వైపు మళ్లడం తప్పనిసరి అన్నారు. రవాణా రంగం తక్కువ ఖర్చుతో కూడిన, కాలుష్యరహిత, స్వదేశీ పరిష్కారాలపై దృష్టి సారించాలని సూచించారు. ఖర్చు తగ్గించుకోవడానికి భద్రత, నాణ్యత విషయాల్లో రాజీపడకూడదని బస్సుల తయారీదారులను ఉద్దేశించి సూచించారు. ప్రజలు ఇప్పుడు చౌక వాహనం కంటే సురక్షితమైన, మెరుగైన వాహనానికే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో బస్సుల తయారీ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి వెయ్యి మంది కోసం ఎనిమిది బస్సులు ఉంటే, మన దేశంలో కేవలం రెండు ఉన్నాయని అన్నారు. రాబోయే మూడేళ్లలో ఎలక్ట్రిక్ బస్సుల అవసరం 1.5 లక్షల యూనిట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

## మహిళా రిజర్వేషన్ అమలుకు కట్టుబడి ఉన్నాం

అందుకే నాలుగు దశాబ్దాలుగా ఈ బిల్లును అడ్డుకున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమే కాకుండా, తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని మండిపడ్డారు. లోక్ సభ, శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడమనే మహాయజ్ఞం ప్రారంభించడానికి సిద్ధమవుతున్నామని ఆయన అన్నారు. మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని అన్నారు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని, సాధారణ మహిళలు పార్లమెంటుకు, అసెంబ్లీకి రావడానికి తెచ్చిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం మహిళలు కేవలం కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు.



## మిట్స్ వర్శిటీ విద్యార్థులకు రిలయన్స్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్స్

### - అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి

కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఇంజనీరింగ్ మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ ఫౌండేషన్ మెరిట్-కమ్-మీన్స్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం గర్వకారణమని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ఒక్కో విద్యార్థికి రూ.50 వేలు చొప్పున మొత్తం రూ.3 లక్షల స్కాలర్‌షిప్స్ లభించాయని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు,తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ చదువులో మెరుగైన ఫలితాలు సాధించిన వారికి ఉన్నత విద్యలో ఆటంకాలు కలుగకుండా చేయాలనే లక్ష్యంతో రిలయన్స్ ఫౌండేషన్ ఈ స్కాలర్‌షిప్‌ను ప్రతి సంవత్సరం కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అందిస్తోంది.స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులను మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో-ఛాన్సలర్ యన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,సీనియర్ మేనేజర్ (స్టూడెంట్ అఫైర్స్) డాక్టర్ అథాహర్ సమీనా మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే

ప్రపంచానికి అందించిన విశాఖ నగరం.. ఉక్కు పునాదులపై నిర్మితమైంది. కానీ నేడు, ఈ ఉక్కు నగర పునాదులను కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంపై నిర్మించబోతున్నాం. మన దేశ భవిష్యత్తును వైజాగ్ నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను" అని లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచం భారీ పరిశ్రమల నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు, తయారీ నుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా మారుతోందని, ఈ మార్పులో విశాఖ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చరిత్రాత్మకమని మంత్రి అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన 15 బిలియన్ డాలర్లతో పాటు, ఒక గిగా వాట్ సామర్థ్యం గల డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఇక్కడ రూపుదిద్దుకోనుందని తెలిపారు. తొలిసారిగా విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయని, కనెక్టివిటీ విషయంలో ఇతర రాష్ట్రాలతో దీటుగా పోటీ పడతామని చెప్పారు. "ఒకప్పుడు ఓడరేవులు ఈ నగరాన్ని ప్రపంచంతో భౌతికంగా కలిపితే, ఇప్పుడు ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా అనుసంధానిస్తాయి. ఈ పెట్టుబడి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, ఆర్థికాభివృద్ధికి ఒక మల్టిప్లయర్," అని లోకేష్ వివరించారు. 2047 నాటికి విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఇటీవల ఆర్సెలార్ మిట్టల్‌తో కలిసి గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశామని, అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరగనుందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిని ఉదాహరణగా చూపుతూ, "ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు గారు సంకల్పించినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. కానీ, స్పష్టమైన విజన్‌తో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో సాధించిన అభివృద్ధిని, విశాఖలో రాబోయే 10 ఏళ్లలోనే సాధించి చూపిస్తాం," అని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రమని, అందుకే తమలో అభివృద్ధి పట్ల కసి, పట్టుదల ఎక్కువగా ఉన్నాయని మంత్రి అన్నారు. "చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం మాకు పడింది. మొదట మద్రాసులో, తర్వాత కర్నూలు రాజధానిగా, ఆ తర్వాత హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుని విడిపోయాం. ఈ అనుభవమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి" అని పారిశ్రామికవేత్తలను కోరారు. మా కేబినెట్‌లో 25 మంది మంత్రుల్లో 17 మంది, శాసనసభ్యుల్లో సగం మంది కొత్తవారేనని, అందరం ఉత్సాహంతో పనిచేస్తున్నామని చెప్పారు.

## అక్కడ 100 శాతం ముస్లిం ఓటర్లు.. గెలిచింది మాత్రం హిందూ అభ్యర్థి!

న్యూఢిల్లీ ఏప్రిల్ 28 : గుజరాత్ లోని గోద్రా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక అరుదైన ఘటన చోటు చేసుకుంది. 100 శాతం ముస్లిం ఓటర్లు ఉన్న ఏడో వార్డులో అపేక్షాబెన్ నైనేష్ భాయ్ సోనీ అనే హిందూ మహిళ హౌవిజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**అభివృద్ధికే పట్టం కట్టిన ఓటర్లు**

సాధారణంగా మతపరమైన సమీకరణాలు బలంగా ఉండే గోద్రా వంటి ప్రాంతంలో ఈ ఫలితం ఒక పెద్ద మార్పునకు సంకేతంగా నిలిచింది. ఓటర్లు మతాన్ని కాకుండా, అభ్యర్థి వ్యక్తిత్వం, వార్డు అభివృద్ధిపై ఉన్న నమ్మకంతోనే ఆమెకు ఓటు వేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె గెలుపు అనంతరం ముస్లిం మహిళలు, యువకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం అక్కడ కనిపించిన మరో విశేషం.

**మత సామరస్యానికి నిదర్శనం :** ఈ విజయం మతసామరస్యానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రాజకీయ పార్టీలు సృష్టించే విభజన రేఖల కంటే ప్రజా సేవకే ప్రాధాన్యం ఇస్తారని ఈ తీర్పు నిరూపించింది. గతంలోనూ ఇక్కడ హిందూ-ముస్లింల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ ఎన్నికల ఫలితాల్లో ఇలాంటి మార్పు రావడం చర్చనీయాంశంగా మారింది.

# వేసవి శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంఈవో ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ మునిగోపాలకృష్ణ పిలుపు**

**- మదనపల్లె గ్రంథాలయంలో ప్రారంభమైన శిక్షణా శిబిరం**





మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్ష,కార్యదర్శుల ఆదేశాల మేరకు మంగళవారం నుండి జూన్ 6 వరకు మదనపల్లె శాఖ గ్రంథాలయంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభమైనట్లు శాఖ గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి తెలిపారు.స్టానిక శాఖ గ్రంథాలయంలో ఆమె ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏంఈవో ప్రభాకర్ రెడ్డి,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,విశ్రాంత బ్యాంకు మేనేజర్ డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,ప్రముఖ నవల రచయిత టిఎస్ఏ కృష్ణమూర్తి,రామసముద్రం ఎంఈఓ,రెడ్డప్ప నాయుడు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి,కార్యదర్శి వాసుదేవ నాయుడు,ప్రసాద్,నరసింహారెడ్డి చక్రవర్తి,పోలీస్ రామ్మూర్తి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సెలవుల్లో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం శాఖా గ్రంథాలయానికి విద్యార్థులు వచ్చి సద్వినియోగం చేసుకునే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రంథాలయాలకు విద్యార్థులు రావడం వల్ల అనేక విషయాలపైన సంపూర్ణ అవగాహన పెంచుకోవడం,పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం సాధ్యమవుతుందని సూచించారు.డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరానికి విద్యార్థులు హాజరు కావడం వల్ల వారిలో దాగివున్న ప్రతిభను పెంచుకోవడానికి దోహదపడుతుందన్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె మారిన అనంతరం మొదటిసారి జరుగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గ్రంథాలయాలు సమాజానికి విజ్ఞానాన్ని అందించే దేవాలయలని సూచించారు.అనంతరం వేసవి కాలంలో దొంగతనాలు జరుగకుండా సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు.గ్రంథాలయ అధికారిని వసంత కుమారి మాట్లా డుతూ వేసవి శిబిరంలో స్పోకెన్ ఇంగ్లీష్,మానవతా విలువలు,యోగా,చిత్రలేఖనం అంశాలపై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందు వరుసలో నిలవాలి

**- కరస్పాండెంట్లు మోడెం శ్రీనివాసరావు,మొరుంపల్లి సహదేవ రెడ్డి పిలుపు**

**- ధాత్రి ఆనంద నిలయంలో ఘనంగా నిశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు**








మదనపల్లె (ప్రజా సీమ) : సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సాయి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు,బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డిలు పేర్కొన్నారు.మంగళవారం నేటి దినపత్రిక సూర్య మదనపల్లి ఇంచార్జ్ కేతిరెడ్డి ఈశ్వర్ రెడ్డి,ఎం.రేవతిల కుమారుడు కే.నిశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ధాత్రి ఆనంద నిలయంలో అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు శ్రీనివాసరావు,సహదేవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నతనం నుండి పిల్లలను సన్మార్గంలో నడిపించాలన్నారు.వారిలో సామాజిక స్పృహ పెంపొందించాలని సూచించారు.పుట్టినరోజు వేడుకలు,ఇతర శుభకార్యాలను నిరాడంబరంగా జరుపుకొని,అందుకయ్యే ఖర్చులను సమాజ సేవా కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు.ఈశ్వర్ రెడ్డి పాత్రికేయుడుగా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తూ తన పిల్లల పుట్టిన రోజు వేడుకల వేళ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు.దీనిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ధాత్రి ఫౌండేషన్ ఆనంద నిలయం అలసిన వృద్ధ జీవితాల ప్రేమాలయమని కితాబునిచ్చారు.ఇక్కడ వృద్ధులకు రుచికరమైన భోజనం వడ్డిస్తూ వారి ఆలనా పాలన చూస్తున్న నిర్వాహకులు డాక్టర్ స్వాతి,చక్రపాణిలను ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నామన్నారు.దాతల సహకారంతో వారు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.అనంతరం వృద్ధులతో కలిసి అందరూ భోజనం చేశారు.ఇందులో భాగంగా అతిథులు మరియు పాత్రికేయులు శ్రీనివాసులు రెడ్డి,లక్ష్మీపతి,మైసూర్ శ్రీనివాస్ యాదవ్,మణికుమార్ తదితరులను డాక్టర్ స్వాతి చక్రపాణిలు శాలువాతో సన్మానించి,మెమొంటోలను అందజేశారు.అంతకుముందు చైతన్య సర్వీస్ సొసైటీలో చిన్నారులు,వృద్ధులకు అల్పాహారం వితరణ చేశారు.సంస్థ జనరల్ సెక్రెటరీ ఎ.కవితా రాణి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.వి.ఎస్ బాబులు సంస్థ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్న పాత్రికేయుడు ఈశ్వర్ రెడ్డి కుటుంబాన్ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో బి.వి.రమణ,చిన్నారులు కేతిరెడ్డి తనూష,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం వేసవి కాలంలో దొంగతనాలు జరుగకుండా సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు.గ్రంథాలయ అధికారిని వసంత కుమారి మాట్లా డుతూ వేసవి శిబిరంలో స్పోకెన్ ఇంగ్లీష్,మానవతా విలువలు,యోగా,చిత్రలేఖనం అంశాలపై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించరాని నేరం

**- చేసిన తప్పులు, నేరాలపై వార్తలు రాస్తే చంపేస్తారా?**

**- టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: జర్నలిస్టులు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధి లాంటి వారని, జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించరాని నేరమని తెలుగుదేశం పార్టీ వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వి.కోట, ఆంధ్రజ్యోతి ఏబిఎన్ విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య అత్యంత బాధాకరమన్నారు. చేసిన తప్పులపై, నేరాలపై వార్తలు రాస్తే చంపేస్తారా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. జర్నలిస్టులు సమాజ హితులని, ప్రజాస్వామ్యం నిలబడాలంటే స్వేచ్ఛాయుతమైన జర్నలిజం తప్పనిసరి చేయాలన్నారు. జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటుందని తెలిపారు.

# అక్షయ పాత్రగా మారిన సంత గేటు వసూలు

**- రెండుసార్లు టెండర్ రద్దు చేయడం వెనుక ఆంతర్యమేమిటి**

**- మున్సిపల్ సొమ్ము స్వాహాపై సమగ్ర విచారణ జరిపించాలి**

**- మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్**



మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లా కేంద్రమైన మున్సిపాలిటీ పరిధిలో ప్రతివారం జరిగే వారపు సంత,తోపుడు బండ్లు,బంకు యజమానుల దగ్గర వసూళ్లు చేసే సొమ్ము ఎక్కడికి పోతోందని, మున్సి పల్ టెండరు ప్రక్రియ పూర్తి చేయకుండా జరుగుతున్న నిర్లక్ష్యం ఏమిటని,ఎవరికి లబ్ధి చేకురుస్తున్నారని మదనపల్లె వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు.మంగళవారం మదనపల్లె అవెన్యూ రోడ్డులోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డారు.సంత గేటు టెండర్ పూర్తయిందా అని ప్రశ్నించారు.రెండుసార్లు స్పెషల్ ఆఫీసర్ టెండరు రద్దు చేస్తే,ఏప్రిల్ 1 నుంచి వసూళ్లు చేసే వాళ్ళు ఎవరిని ప్రశ్నించారు.మార్చి 31 నాటికి గత కాంట్రాక్టర్ కాలపరిమితి ముగిసిందని,కొత్తవారికి అవకాశం ఇవ్వనప్పుడు,ఆ సొమ్ము వసూళ్లు చేసే వారు ఎవరని ప్రశ్నించారు.సంత గేటు వసూళ్ళు అక్షయ పాత్ర లాగా మారాయని,టెండర్ ఫైనల్ చేయకుండా వసూళ్ళు చేసుకుని స్వాహా చేయడంలో మున్సిపల్ అధికారుల పాత్ర ఎమిటని,దీనిపై సమగ్ర విచారణ జరిపించి,భాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.సంత,తోపుడు బండ్ల వద్ద నిర్దిష్టంగా ఎంత వసూలు చేయాలనే సూచిక బోర్డులు లేవని,వాటిని ఏర్పాటు చేసి తోపుడు బండ్లు,బుట్టలు,చిన్న షాపులు,తాత్కాలిక షాపులు,సంతలో ఏర్పాటు చేసిన గోడలపై ఎంత వసూళ్ళు చేయాలనే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా తోపుడు బండ్లుకు గేటు వసూలు చేయమని ఇచ్చిన హామి నిలబెట్టుకోవాలని హితవు పలికారు. టెండరు ప్రక్రియలో సైతం పారదర్శకత వుండాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న గోల్ మాల్ పైన సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారుకు స్పందించి అక్రమంగా వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో స్థానిక వ్యాపారులతో కలిసి నిరసనలు చేపడుతామని హెచ్చరించారు.

# చంద్రబాబు, లోకేష్ లకు శతమానం భవతి

**- జ్యోతి సిద్దేశ్వర ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు**

**- ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి**







సిద్ధవటం, ప్రజాసీమ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి, టీడీపీ యువ నాయకులు నారా లోకేష్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో రాష్ట్ర భవిష్యత్తు కోసం సుపరిపాలన అందించేలా భగవంతుని ఆశీస్సులు నిండుగా ఉండాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో వెలసిన శ్రీశైల దక్షిణ ద్వారంగా ప్రసిద్ధి చెందిన జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. 21 మంది వేద పండితులతో శాస్త్రత్తంగా చంద్రబాబు, నారా లోకేష్ గోత్రాలతో రుద్రాభిషేకం కుంకుమార్చన పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివరపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ లాంటి దుష్ట పార్టీని ఎదుర్కోవాలంటే మంచి పరిపాలనతో పాటు శక్తివంతమైన శివుని ఆశీస్సులు కూడా రాష్ట్ర ప్రభుత్వంపై, రథసారధి నారా చంద్రబాబునాయుడు పై భవిష్యత్తు సారధి నారా లోకేష్ పై మెండుగా ఉండాలని ఆ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామని, అందరి అండతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ప్రభుత్వానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా ప్రతి నాయకుడు కార్యకర్త నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కు సంపూర్ణ సహకారాలు అందించేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. అలాగే టిడిపి భవిష్యత్తు ఆశాకిరణం నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీని బలోపత్యం చేస్తూ ఆంధ్ర రాష్ట్రంలో కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న నారా లోకేష్ ఆ శివయ్య ఆశీస్సులతో దేశంలోనే గర్వించదగ్గ నాయకుడిగా ఎదగాలని అందుకు ప్రతి నాయకుడు కార్యకర్త ఒక సైనికునీలా పనిచేస్తూ నారా లోకేష్ కు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేయబోతున్నానని ఈ అవకాశాన్ని తనకు కల్పించిన టిడిపి అధిష్టానానికి, సహకరించిన ప్రతి ఒక్కరికి పార్టీ బలోపేతం దిశగా కష్టపడి పనిచేసి వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలియజేశారు.

## జిల్లా యంత్రాంగం తీసుకున్న పటిష్టమైన చర్యలతో జిల్లాలో డీజిల్ కొరత సమస్యకు తెర

నరసరావుపేట, ఏప్రిల్ 28 : జిల్లా యంత్రాంగం తీసుకున్న పటిష్టమైన చర్యలతో జిల్లాలో డీజిల్ కొరత సమస్యకు తెరపడింది. పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా , జాయింట్ కలెక్టర్ సంజన సింహ రెవిన్యూ అధికారులు గత రెండురోజులుగా డీజిల్ కొరత సమస్యను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. గత శనివారం నుండి సోషల్ మీడియాలలో డీజిల్ కొరత అని కొన్ని వదంతులు వ్యాపించడంతో ప్రజలు ఆందోళనలతో అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు చేయడంతో డీజిల్ కొరత పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రముఖ్యమంత్రివర్యులు, జిల్లా మంత్రులు ఆదేశాలతో జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ క , జాయింట్ కలెక్టర్ లు నిరంతరం ఎప్పకప్పుడు పరిస్థితిని అధికారులతో సమీక్షిస్తూ, సోషల్ మీడియా వదంతులపై ప్రజలకు వివరించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ జాతీయ తెలుగుదినపత్రిక


# చల్ మోహానా

**- జ్యోతి నుండి అమరావతి వరకు - గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు**
**- 44 ఏళ్లగా ఒకే జెండా, ఒకే గుర్తు, ఒకే పార్టీ - పసుపు సైనికునికి పట్టాభిషేకం - హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు కార్యకర్తలు -రాష్ట్ర కార్యదర్శిగా అమరావతిలో నేడు ప్రమాణ స్వీకారం**







సిద్ధవటం( ప్రజా సీమ ) : టీడీపీ పార్టీ ఆవిర్భావం నుండి ఒకే పార్టీలో కొనసాగడం ఒకే గుర్తుపై నిలిచి ఉండడం ఆషా మాషి విషయం అనుకుంటున్నారా. అలా నిల్చున్న అతి కొద్దిమంది నాయకులలో మారుమూల ప్రాంతం నుండి పార్టీకి సేవలు అందిస్తూ గ్రామస్థాయి నుండి మండల స్థాయికి నేడు మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదిగి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న కడప జిల్లా సిద్ధవటం మండలం జ్యోతి గ్రామానికి చెందిన శనివరపు మోహన్ రెడ్డి కి సముచిత గౌరవం దక్కడం పట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**జ్యోతి నుండి అమరావతి వరకు**

ఒకప్పుడు సిద్ధవటం మండలంలో జ్యోతి గ్రామం అంటే కొందరికి మాత్రమే తెలుసు. 1983లో జ్యోతి గ్రామం నుండి అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో అడుగులు వేసి నేడు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మారుమూల జ్యోతి గ్రామం నుండి ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతికి రాష్ట్రస్థాయిలో తన సేవలను పార్టీకి అందించేందుకు మోహన్ రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదు. దాదాపు 44 సంవత్సరాలుగా సిద్ధవటం మండలంలో ఎంతోమంది నాయకులు తెలుగుదేశం పార్టీ లోకి వచ్చారు వెళ్లిపోయారు.కానీ నాటినుండి నేటి వరకు ఒకే పార్టీ ఒకే జెండా ఒకే గుర్తు అనే నిదానంతో అధినేతలు ఎవరైనా పార్టీ ఆదేశాల శిరోధారంగా పనిచేస్తున్న శనివారపు మోహన్ రెడ్డికి రాష్ట్రస్థాయిలో అనేకమంది ప్రముఖ నాయకులతో పరిచయాలతో పాటు ఆయన పార్టీకి చేసిన సేవలకే రాష్ట్రస్థాయి పదవి వరించింది.

**పార్టీ కోసం ఎంతవరకైనా,,,,**

తెలుగుదేశం పార్టీలో రైతు సంఘం నాయకునిగా, ఆనాడు ఎటువంటి బాధ్యతలు అయితే చేపట్టారో, ఎలా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారో అటు తర్వాత మండల పార్టీ అధ్యక్షులుగా పది సంవత్సరాల పాటు వైసీపీకి దీటుగా సిద్ధవటం మండలంలో ఆయన పనితీరు కు నిదర్శనమే టిడిపి రాష్ట్ర కార్యదర్శి పదవి. తను నమ్ముకున్న పార్టీ కోసం తమ ప్రాంత అభివృద్ధి కోసం సొంత పార్టీ నాయకులతో అయినా దగ్గరుండి పోరాడి మరీ పనిచేయించుకోవడం మోహన్ రెడ్డి స్టైల్. అందుకే ఆయన ఒక సబ్జెక్ట్ తీసుకున్నారు అంటే ఉన్నత స్థాయి నాయకులు ఎవరైనా అయితే పనిచేయడం, పని కాకపోతే ఆయనకు నచ్చచెప్పేందుకు ప్రయత్నిస్తారు కానీ ఎక్కడ పని చెయ్యం అనే మాట చెప్పే ధైర్యం చెయ్యరు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి మోహన్ రెడ్డి విధేయత,తమ ప్రాంతం అభివృద్ధిపై ఉన్న అవగాహనకు ఎవరైనా సలాం కొట్టాల్సిందే. అటు పార్టీకి ఇటు తమ ప్రాంతానికి సరైన న్యాయం చేసేలా పనిచేస్తూ ఇప్పటికీ తమ చిరకాల కోరిక అయిన అన్న ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన జ్యోతి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేందుకు మంత్రులతోపాటు అధికారులతో కూడా మాట్లాడుతూ ఒత్తిడి తీసుకొస్తున్నారంటే మోహన్ రెడ్డి కమిట్మెంట్ను అర్థం చేసుకోవచ్చు. అందుకే ఆయన నేటికీ పార్టీ కోసం ప్రాంతం కోసం తగ్గేదేలే అంటుంటారు. రాష్ట్ర కార్యదర్శిగా సిద్ధవటంలో ఎటువంటి ప్రతిభ కనపరిచారో నేడు రాష్ట్రస్థాయిలో కూడా మోహన్ రెడ్డి తన గలంతో పార్టీకి మరో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలుస్తారని పలువురు తెలియజేస్తున్నారు

**చల్ మోహన,, జ్యోతి టు అమరావతి**

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మోహన్ రెడ్డి కి మద్దతుగా ఆయన అభిమానులు చల్ మోహనా అంటూ ప్రమాణ స్వీకారానికి జ్యోతి గ్రామంలో నుండి అమరావతికి బయలుదేరారు. మండల నాయకునిగా మా మధ్య ఉన్న మోహన్ రెడ్డి నేడు రాష్ట్ర స్థాయి క్యాడర్ అమరావతిలో చోటు సంపాదించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రాంతా అభివృద్ధికి, పార్టీ బలో పేతానికి కృషి చేయాలని వారు ఆకర్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్, డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, సిద్ధవటం మండల సింగల్ విండో అధ్యక్షులు, దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, టిడిపి యువ నాయకులు, తూర్ర ప్రతాప్ నాయుడు, మాధవరం హరిప్రసాద్, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల ఆర్థిక స్వావలంబనకు చేయూత

**- జీవనోపాధి దిశగా మూడు చక్రాల స్కూటర్ల పంపిణీ**
**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి**






మదనపల్లె (ప్రజా సీమ) : విభిన్న ప్రతిభావంతుల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని కలెక్టర్ నిషాంత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు,వయోవృద్ధుల సహాయ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 60 మంది విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా మూడు చక్రాల స్కూటర్లు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జేసి శివ్ నారాయణ్ శర్మ,ఏపీ విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ జి.నారాయణస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో కృషి చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలోని 60 మంది దివ్యాంగులకు రూ.60 లక్షల విలువైన రెట్రో ఫిట్టేడ్ మూడు చక్రాల స్కూటర్లు ఉచితంగా పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.రాష్ట్రంలోనే ప్రథమంగా ఈ పథకానికి జిల్లాలోని లబ్ధిదారులు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణమన్నారు.విభిన్న ప్రతిభావంతుల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని,ఈ త్రీ వీలర్ వాహనాలు వారి ఉపాధి అవకాశాలను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఆర్థోపెడిక్ లోకోమోటివ్ వికలాంగత్వం ఉన్నవారికి ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు.ప్రత్యేకంగా ప్రయాణం చేసేటప్పుడు దివ్యాంగులకు ఎన్నో కష్టాలు ఉంటాయని,ఈ ఉచిత మూడు చక్రాల స్కూటర్లు వారి జీవనంలో అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.కేంద్ర ఆర్టిఫిషియల్ లింగ్స్ కార్పొరేషన్ ద్వారా రూ1.68 కోట్ల విలువైన కృత్రిమ పరికరాలు,హియరింగ్ పరికరాలు జిల్లాకు వచ్చాయన్నారు.అవసరమైన వారు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖను సంప్రదించాలని తెలిపారు.దివ్యాంగుల జీవితాలలో ఇబ్బందులను తొలగించాలంటే ఆర్థిక అభివృద్ధి ముఖ్యమని,జిల్లాలోని దివ్యాంగులకు ప్రత్యేకంగా ఆర్థిక అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు వినియోగించుకుని అభివృద్ధి పథంలో పయనించి వారి జీవితాలను ఆనందమయం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ మాట్లాడుతూ దివ్యాంగుల నిత్య జీవితానికి,వ్యాపారాలు చేసుకోవడానికి,ప్రయాణాలకు ఈ ఉచిత మూడు చక్రాల స్కూటర్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని వారి జీవితాలను మెరుగుపరచుకోవాలని,మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులచే దివ్యాంగులకు ఉచిత మూడుచక్రాల స్కూటర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సహాయ కార్పొరేషన్ సహాయ సంచాలకులు ఆర్.వి కృష్ణ కిషోర్,వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,జిల్లా దివ్యాంగుల సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి,జిల్లా మేనేజర్,వారి సిబ్బంది,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో పంటలు పరిశీలించిన సింగం రామకృష్ణా రెడ్డి

**- కిసాన్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని స్పష్టం**
**- ఇంధన కొరతతో రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని వెల్లడి**





మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ సూచనల మేరకు నిత్యం రైతుల సమస్యలను తెలుసుకుంటూ వారి పండించిన పంటలను పరిశీలిస్తున్నారు. మంగళవారం కడప జిల్లా,వేంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సింగం రామకృష్ణారెడ్డి పర్యటించారు. రైతులు సాగుచేసిన టమోటా,మిర్చి, బొప్పాయి,నిమ్మ,పూల తోటలను పరిశీలించారు. మండు వేసవిని లెక్కచేయకుండా పొలాల్లో పర్యటించి,రైతుల కష్ట నష్టాలను తెలుసుకున్నారు. ప్రతి రైతు తాము కష్టాల్లో ఉంటున్నామని,పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడిన సైతం కోల్పోవాల్సి వస్తుందని తెలియ జేశారు.పెట్రోల్, డీజిల్ కొరత వల్ల సకాలంలో పండించిన పంట మార్కెట్‌కు తీసుకోలేకపోతున్నట్లు వాపోయారు. అనంతరం సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.పెట్రోల్,డీజిల్ కొరతను త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు.రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి వారిని లాభాల బాటలో నడిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు అంతా మేలు జరుగుతుందని చెప్పారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి రైతుకు సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందని సింగం రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.


ప్రజాసీమ
PRGI Regd. No : APTEL/26/A0819
జాతీయ తెలుగు దినపత్రిక



# అర్హతకు మించిన అర్హత ఏంటి?

- వైద్య విద్యాశాఖలో నచ్చిన వారికే ఉద్యోగం
- మెరిట్ జాబితాల్లో మాయాజాలం
- "సీనియర్ రెసిడెన్సీ" వడపోత పరికరమా?
- అత్యవసరం అంటారు.. అర్హులున్నా భర్తీ చేయరు

ఏపీ బ్యూరో (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ వైద్య విద్యాశాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల ప్రక్రియపై బయటపడుతున్న విషయాలు ఇప్పుడు సాధారణ పరిపాలనా లోపాలుగా కనిపించడం లేదు. అవి ముందే నిర్ణయించుకున్నట్టుగా ఒక అక్రమ పద్ధతిలో నడుస్తున్నాయా అన్న అనుమానం వ్యక్తమవుతోంది. 2022 నుంచి వరుసగా "అత్యవసర నియామకాలు" పేరుతో ప్రకటనలు వెలువడుతున్నా అన్ని ఉద్యోగాలనూ భర్తీ చేయడం లేదు. ఖాళీలు ఉంచడం కోసం అర్హులు ఉన్నప్పటికీ వారిని అనర్హులుగా చూపిస్తున్నారు. అంతేకాకుండా కొందరు అభ్యర్థులు మధ్యలో చొప్పించిన మెడికల్ ఎమ్మెస్సీ, పీహెచ్డీ సర్టిఫికెట్లను కూడా ఏమాత్రం పరిశీలించలేదు. 2023లో ప్రీ అండ్ పారాక్లినికల్ సబ్జెక్టులైన అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఫార్మకాలజీ విభాగాల్లో ప్రకటించిన పోస్టుల్లో ముప్పై శాతానికి పైగా భర్తీ చేయలేదు. ముఖ్యంగా ఈడబ్ల్యూఎస్ వర్గంలో "అర్హులెవరూ లేరు" అంటూ ఖాళీగా వదిలేయడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఎందుకంటే అదే వర్గంలో అర్హులైన అభ్యర్థులు ఉన్నారని రికార్డులు చెబుతున్నాయి. ఇక్కడే అసలు సమస్య బయటపడుతోంది. పోస్టులు ఖాళీగా ఉండటం కాదు అర్హులు ఉన్నప్పటికీ భర్తీ చేయకపోవడమే అసలు ప్రశ్న.


Reg. No.: 101/2021 Email: hrdareforms@gmail.com WhatsApp No.: 77992 88889
HEALTHCARE REFORMS DOCTORS ASSOCIATION – ANDHRA PRADESH
instagram.com/hrda.ap/ facebook.com/HrdaAp YouTube.com/@HRDAAP x.com/@hrda_ap

HONORARY PRESIDENT
- Dr. Ramana N

PRESIDENT
- Dr. M. Venkata Ramana

VICE PRESIDENTS
- Dr. Metta Jayachandra Reddy
- Dr. Babji Shaik
- Dr. A. Siva Mourya Gupta

GENERAL SECRETARY
- Dr. Mahesh Mandala

JOINT SECRETARIES
- Dr. Naga Santhosh Kumar KVV
- Dr. Deepchand Natra
- Dr. K. Amarasimha Raju
- Dr. Shaik Karimulla
- Dr. Bolla Mounika

SPOKESPERSON
- Dr. Manthini Vinod Kumar

EXECUTIVE MEMBERS
- Dr. Busi Moses
- Dr. PavanKumar Patnala
- Dr. Rallapeta Manasa
- Dr. Srihari Kuruva
- Dr. Rittapalli Pramod Kumar
- Dr. Kola Alekhya

TREASURER
- Dr. Bolem Teja Naveen

HON'BLE ADVISORS
- Dr. K. Mahesh Kumar
- Dr. Rama Mohan Sepuri
- Dr. Md. Khader Faheem

CO-ORDINATION COMMITTEE
- Dr. E. Ganesh Reddy
- Dr. Thalvaipati Manideep
- Dr. Bheema Sai Sumanth
- Dr. Byreddy Govinda Reddy

Lr. No.: 028/2026

30.03.2026,
Vijayawada.

To
The Director of Medical Education,
Andhra Pradesh, Vijayawada.

Sub: Representation regarding gross violations of NMC Regulations, Government Orders, eligibility norms, and Rule of Reservation in selection of Non-Medical (M.Sc., Ph.D.) candidates for Assistant Professor posts under Notification No. 02/2023

Ref: 1. Notification No. 02/2023, Dated: 14.07.2023 – APMSRB
2. GO Ms. No. 154, HM & FW Dept., Dated: 27.06.2002
3. GO Ms. No. 188, HM & FW Dept., Dated: 15.07.2022
4. NMC Teachers Eligibility Qualifications (TEQ) Regulations, 2022
5. AP State & Subordinate Service Rules – Rule of Reservation

Respected Sir,

We hereby submit this representation bringing to your attention serious statutory, regulatory, and constitutional violations in the ongoing selection process for Assistant Professor posts in Government Medical Colleges under the above notification.

I. Violation of Government Orders
- GO Ms. No. 154 mandates that "Appointments to teaching posts shall be made strictly in accordance with prescribed qualifications and service rules."
- GO Ms. No. 188 further reinforces "Recruitment shall strictly adhere to statutory norms and guidelines issued by competent authorities, including NMC."
However, the present selection process is in clear deviation from these binding Government Orders.

II. Violation of NMC TEQ Regulations, 2022
- As per NMC Regulations, 15% Cap Rule - Non-medical faculty shall not exceed 15% of total sanctioned posts and Absolute Restriction in Pharmacology. In Contrary to the above: Non-medical candidates have been selected despite availability of ~22 eligible MD/MS candidates. The 15% cap has been exceeded in multiple departments.
- Non-medical candidates are being appointed as a matter of routine rather than exception, defeating the intent of NMC.

III. Department-wise Statutory Violations
Anatomy: 26 posts → Maximum permissible: 4 → Exceeded
Physiology: 46 posts → Maximum permissible: 8 → Exceeded
Biochemistry: 21 posts → Maximum permissible: 3 → 4 selected (Violation)
This reflects a systemic breach of statutory caps, not an isolated deviation.

IV. Critical Eligibility & Recognition Violations
- As per NMC norms, "Only recognized qualifications obtained from approved institutions and PHDs through full-time in campus mode shall be valid for faculty appointments."
- However, it is observed, Selected candidates possess non-recognized M.Sc qualifications and Ph.D. degrees obtained not through full time mode, which are not valid under NMC.
- Institutions from which qualifications are obtained lack NMC recognition.
Hence, such candidates are ineligible at the threshold, rendering their selection illegal, arbitrary, and void ab initio.

V. Violation of Rule of Reservation (RoR)

Reg. No.: 101/2021 Email: hrdareforms@gmail.com WhatsApp No.: 77992 88889
HEALTHCARE REFORMS DOCTORS ASSOCIATION – ANDHRA PRADESH
instagram.com/hrda.ap/ facebook.com/HrdaAp YouTube.com/@HRDAAP x.com/@hrda_ap

HONORARY PRESIDENT
- Dr. Ramana N

PRESIDENT
- Dr. M. Venkata Ramana

VICE PRESIDENTS
- Dr. Metta Jayachandra Reddy
- Dr. Babji Shaik
- Dr. A. Siva Mourya Gupta

GENERAL SECRETARY
- Dr. Mahesh Mandala

JOINT SECRETARIES
- Dr. Naga Santhosh Kumar KVV
- Dr. Deepchand Natra
- Dr. K. Amarasimha Raju
- Dr. Shaik Karimulla
- Dr. Bolla Mounika

SPOKESPERSON
- Dr. Manthini Vinod Kumar

EXECUTIVE MEMBERS
- Dr. Busi Moses
- Dr. PavanKumar Patnala
- Dr. Rallapeta Manasa
- Dr. Srihari Kuruva
- Dr. Rittapalli Pramod Kumar
- Dr. Kola Alekhya

TREASURER
- Dr. Bolem Teja Naveen

HON'BLE ADVISORS
- Dr. K. Mahesh Kumar
- Dr. Rama Mohan Sepuri
- Dr. Md. Khader Faheem

CO-ORDINATION COMMITTEE
- Dr. E. Ganesh Reddy
- Dr. Thalvaipati Manideep
- Dr. Bheema Sai Sumanth
- Dr. Byreddy Govinda Reddy

Under AP State Rules, "Appointments shall strictly follow the 100-point roster system."
However, Counselling has been completed up to Roster Point No. 21
Further counselling must legally continue from Roster Point No. 22
Any deviation amounts to constitutional violation under Articles 14 & 16

VI. Cumulative Illegality
The present process suffers from:
- Violation of binding Government Orders
- Non-compliance with NMC statutory regulations
- Selection of ineligible candidates
- Breach of 15% cap on Non-Medical faculty
- Violation of Reservation roster
- Denial of rightful opportunity to eligible Medical candidates

In light of the above, HRDA respectfully seeks:
1. Immediate review and revision of the provisional/final selection list
2. Strict enforcement of NMC TEQ Regulations, 2022
3. Priority appointment of MD/MS candidates
4. Implementation of 15% cap on Non-Medical faculty without exception
5. Disqualification of ineligible candidates with non-recognized M.Sc and part time PHD.
6. Strict adherence to Rule of Reservation, continuing from Roster Point No. 22
7. Immediate deferment of counselling scheduled on 30.03.2026 pending compliance
8. Department-wise audit of eligibility, recognition status, and Non-Medical proportion

This representation is submitted in the interest of upholding statutory compliance, maintaining academic standards, and ensuring fairness in public employment.

Failure to rectify these violations may compel initiation of appropriate legal proceedings before competent judicial forums.

Thankyou, sir

Yours faithfully,
(Dr. M. VENKATARAMANA)
PRESIDENT
HEALTHCARE REFORMS DOCTORS ASSOCIATION
ANDHRA PRADESH

COPY TO:
1. The Hon'ble Health Minister, Govt. of AP, Amaravathi.
2. OSD to Health Minister, Govt of AP, Amaravathi.
3. The Health Secretary, Govt. of AP, Amaravathi.

ఇదో వ్యూహమా?

ఈ ప్రక్రియ వెనుక ఒక వ్యూహం పనిచేస్తోందా అన్న అనుమానం బలపడుతోంది. మొదట అన్ని పోస్టులు ప్రకటించడం, తరువాత కొంతమందినే ఎంపిక చేసి మిగిలిన పోస్టులకు "అర్హులే లేరు" అంటూ నిలిపివేయడం, తరువాత మళ్లీ అదే పోస్టులను తదుపరి ప్రకటనలో తీసుకురావడం చేస్తున్నారు. ఇలా చేస్తే ఎంపికలపై పూర్తి నియంత్రణ కొందరి చేతుల్లోనే ఉండే ప్రమాదం ఉంది. ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే నిబంధనల వినియోగం. జాతీయ వైద్య మండలి 2022 మార్గదర్శకాల ప్రకారం మెడికల్ ఎంఎస్సీ, పీహెచ్డీ అభ్యర్థులకు సీనియర్ రెసిడెన్సీ అవసరం లేదని స్పష్టంగా ఉన్నప్పటికీ రాష్ట్ర స్థాయిలో దానిని తప్పనిసరి అర్హతగా మార్చారు. అదే సమయంలో కొంతమంది ఆ సర్టిఫికెట్లు పుట్టించుకుని ఉద్యోగాల్లో చేరారు. తరువాత న్యాయస్థానం జోక్యంతో ఆ నిబంధనను సడలించి ఉద్యోగాలు ఇచ్చారు. ఇవన్నీ కలిపి చూస్తే నిబంధనలతో ఒక ప్రణాళికాబద్ధమైన ఆట ఆడినట్టే కనిపిస్తోంది. కొందరు జత చేసిన సీనియర్ రెసిడెన్సీ సర్టిఫికెట్లు చెల్లుబాటు అవుతాయా?, అవి ఎలా వచ్చాయి? వాటిని అంగీకరించిన వారు ఎవరు? అనేవి ఇక్కడ అత్యంత గంభీరమైన ప్రశ్నలుగా మిగిలిపోయాయి.

తిరస్కరణ విధానమూ అనుమానాస్పదం

అభ్యర్థులను తిరస్కరించిన(రిజెక్షన్) విధానం కూడా అనుమానాస్పదంగా మారింది. కొందరు అభ్యర్థులను మొదట "సీనియర్ రెసిడెన్సీ లేదు" అంటూ తిరస్కరించడం, అవి అవసరం లేదని కోర్టు చెప్పాక మరొకటి లేదంటూ వారిని జాబితా నుంచి తొలగించడం లాంటివి చూస్తే ఇది సాధారణ పొరపాటు కాదని తేటతెల్లం అవుతోంది. సర్టిఫికెట్ల పరిశీలన కూడా ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. నిజమైన పత్రాలు సమర్పించిన అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోకపోవడం, అనుమానాస్పద సర్టిఫికెట్లతో కొందరిని ఎంపిక చేయడం అనేది కేవలం నిర్లక్ష్యం కాదు. వ్యవస్థలో వేళ్లూనుకున్న లోతైన లోపం. ముఖ్యంగా కొంతమంది పీహెచ్డీ పట్టాలపై అనుమానాలు ఉన్నాయని వినిపిస్తున్న సమయంలో అధికారుల మౌనం మరింత సందేహాలను పెంచుతోంది. ఈ మొత్తం వ్యవహారం చివరకు ఒక పెద్ద ప్రశ్న వద్ద నిలుస్తోంది. నియామకాలు నిజంగా అర్హత ఆధారంగా జరుగుతున్నాయా? లేక కొంతమందిని మాత్రమే వ్యవస్థలోకి తీసుకొచ్చే ఉద్దేశ్యంతో జరుగుతున్నాయా? ఇప్పటికే న్యాయస్థానం జోక్యం చేసుకున్న ఈ వ్యవహారంలో మరింత లోతైన దర్యాప్తు అవసరం ఎంతైనా ఉంది.

**ఖాళీలు ఎందుకు భర్తీ కాలేదు?**

**నిబంధనలు ఎందుకు మార్చబడ్డాయి?**

**అర్హులను ఎందుకు తిరస్కరించారు?**

అనుమానాస్పద సర్టిఫికెట్లపై చర్యలు ఎందుకు లేవు? ఈ ప్రశ్నలకు సమాధానం దొరికితేనే అసలు సత్యం బయటపడుతుంది. ఇది కేవలం ఉద్యోగాల వివాదం కాదు. ఇది రేపటి వైద్య వ్యవస్థ భవిష్యత్తుపై నేరుగా పడే ప్రభావం.

**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన హెచ్ఆర్డీఏ**

హెల్త్కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ కూడా ఈ ఏడాది మార్చి 30న ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఈ ఫిర్యాదులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఎన్ఎంసీ నిబంధనలు, రిజర్వేషన్ విధానాలను ఉల్లంఘిస్తూ నియామకాలు జరిగాయని పేర్కొంది. నిబంధనల ప్రకారం నాన్-మెడికల్ ఫ్యాకల్టీ నియామకాలు 15 శాతం మించకూడదని ఉన్నప్పటికీ, కొన్ని విభాగాల్లో ఈ పరిమితిని దాటినట్టు ఆరోపించడంతో పాటు, గుర్తింపు లేని డిగ్రీలు, ఫుల్టైమ్ కాని అర్హతలతో అభ్యర్థులను ఎంపిక చేశారని వెల్లడించింది. అలాగే రిజర్వేషన్ రోస్టర్ను సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల అర్హులైన మెడికల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని పేర్కొంటూ, మొత్తం ఎంపిక ప్రక్రియను తక్షణమే పునఃసమీక్షించాలని డిమాండ్ చేసింది. లోపాలను సరిచేయకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# నిత్యాన్నదాత డొక్కా సీతమ్మకు ఘన నివాళి

**- మధ్యాహ్న భోజన పథకానికి సీతమ్మ పేరు పెట్టడం అభినందనీయం- జనసేన నేత దాసరి రవిశంకర్**




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: జనసేన పార్టీ సీనియర్ నేత దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఆయన కార్యాలయంలో నిత్యాన్నదాతగా, అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మ వర్ధంతిని ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా పేరు పెట్టడం అభినందనీయమన్నారు. గోదావరి జిల్లాల్లోని పలు గ్రామాలకు తరచూ వెళ్లి వరదలు, అనావృష్టి వంటి విపత్తుల సమయంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు డొక్కా సీతమ్మ అన్నదానం చేసి ఆదుకున్న మహానుభావురాలని కొనియాడారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప దానం లేదనే సందేశాన్ని ఆమె తన జీవితంతో చాటి చెప్పారన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భారతీయ సంప్రదాయాన్ని ఆచరణలో చూపిన మహనీయురాలు డొక్కా సీతమ్మ అని పేర్కొన్నారు. ఆమె జీవితం అన్నదానం గొప్పతనానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకృష్ణారెడ్డి, మత్తయ్య, కృష్ణ, గంగన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటివనరుల పునరుద్ధరణకు సమగ్ర కార్యాచరణ

**- జలధార జలహారతి పనులలో వేగం పెంచాలి**

**- ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ వై.వి.కె.షణ్ముఖ్ కుమార్**




మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లెలోని ఆర్ఆర్ కళ్యాణ మండపంలో జలధార – జల హారతి కార్యక్రమంపై ఎన్ఆర్ ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ వై.వి.కే షణ్ముఖ్ కుమార్ అధ్యక్షతన అవగాహన,శిక్షణా సమావేశం నిర్వహించారు. అన్నమయ్య,కడప జిల్లాల పరిధిలోని ఎంపీడీఓలు,ఏపీడీలు,ఏటీఓలు,టెక్నికల్ అసిస్టెంట్లు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామాల నీటి వనరుల పునరుద్ధరణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఇందుకు చెరువులు,ఫీడర్,సప్లై ఛానల్స్ పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువులకు అనుసంధానంగా ఉన్న ఫీడర్ ఛానల్స్,సప్లై ఛానల్స్,నీటి ప్రవాహ మార్గాలన్నింటినీ సమగ్రంగా పునరుద్ధరించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేశారు. ఎక్కడ నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉన్నాయో వాటిని తొలగిస్తూ,ప్రతి పని ఉపాధి హామీ కూలీలతోనే చేపట్టాలని సూచించారు. దీని ద్వారా నీటి నిలువ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని పేర్కొన్నారు. రోజువారి ఉపాధి హామీ శ్రామికుల సంఖ్యను పెంచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జలధార–జలహారతి కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయడం ద్వారా చెరువులు,కాలువలు పునర్జీవం పొందుతాయని,భూగర్భ జలాలు మెరుగుపడతాయన్నారు. అన్నమయ్య,కడప జిల్లాలలో ప్రతి అధికారి బాధ్యతతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం కింద శ్రామికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని డైరెక్టర్ స్పష్టం చేశారు. కూలీల నమోదులో నిర్లక్ష్యం వహించినా,పనుల అమలులో ఆలస్యం జరిగినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య,కడప జిల్లాల డ్వామా పీడీలు వెంకటరత్నం,ఆది శేషారెడ్డి,జిల్లా భూగర్భ జలాల శాఖ ఈఈ సువర్ణ కుమార్,ఎంపీడీఓలు,ఏపీడీలు,ఏటీఓలు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య హేయం

**- నిందితులను కఠినంగా శిక్షించాలి**

**- సీఐ నరసింహులుకీ జర్నలిస్టులు వినతిపత్రం**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: చిత్తూరు జిల్లా, వి.కోట మండల ఆంధ్రజ్యోతి విలేకరి కె.జగన్ మోహన్ రెడ్డిని అతి దారుణంగా హత్య చేయడం పట్ల వేంపల్లె జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతిని, నిరసనను వ్యక్తం చేశారు. మంగళవారం వేంపల్లె పోలీస్ స్టేషన్లో సిఐ నర్సింహులును కలిసి జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపే విలేకరులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న విలేకరిని మాటు వేసి అత్యంత క్రూరంగా చంపడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు. జగన్ మోహన్ రెడ్డి హత్య కేసులో నిందితులను వెంటనే గుర్తించి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే మరణించిన విలేకరి కుటుంబానికి భారీ పరిహారం అందించి, వారి పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం చేపట్టాలని కోరారు.

**సిఐ స్పందన**

జర్నలిస్టుల నుంచి వినతి పత్రాన్ని స్వీకరించిన సిఐ నర్సింహులు మాట్లాడుతూ.. విలేకరి హత్య ఉదంతం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, నిందితులు ఎవరైనా చట్టం ముందు నిలబెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండలంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీకోట పాత్రికేయుడి హత్యపై పీలేరు లో ఆగ్రహ జ్వాలలు

**గాంధీ విగ్రహం వద్ద భారీగా కొవ్వొత్తుల ర్యాలీ**




పీలేరు(ప్రజా సీమ) : చిత్తూరు జిల్లా వీకోటకు చెందిన పాత్రికేయుడు జగన్మోహన్ రెడ్డి హత్యపై పీలేరు పట్టణంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ దారుణ ఘటనను ఖండిస్తూ పీలేరు నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద పాత్రికేయులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, సామాన్య ప్రజలు భారీగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హత్యకు గురైన పాత్రికేయుడికి నివాళులర్పిస్తూ కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, కఠిన శిక్షలు విధించాలని గట్టిగా కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు నిందితులను బయటకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని, పాత్రికేయుల రక్షణకు భద్రతా చర్యలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జాకీర్ హుస్సేన్, ఆంధ్రజ్యోతి జాకీర్, పాత్రికేయులు రాజు, సుబ్రహ్మణ్యం, రవి కిషోర్, భాను ప్రకాష్, జిక్రియా, కిల్లా విజయ్ కుమార్, గండికోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా హత్యపై ప్రజల్లో ఉన్న ఆవేదన, ఆగ్రహం స్పష్టంగా వ్యక్తమైంది.

# ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ నమోదు

## - ఈ-నామినేషన్‌పై ప్రత్యేక దృష్టి



నెల్లూరు, ఏప్రిల్ 28(ప్రజా సీమ): కార్మికుల సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, జిల్లాలో పనిచేస్తున్న అన్ని ఔట్‌సోర్సింగ్ కార్మికులు తప్పనిసరిగా ఈఎస్ఐ , ఈపీఎఫ్ నవోదు ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని డిఆర్వో విజయ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కార్మికుడు ఈ-నామినేషన్ దాఖలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కార్డుల జారీతో పాటు ఈ-నామినేషన్ నమోదు కార్యక్రమం ఏప్రిల్ 29 నుండి ఏప్రిల్ 30 వరకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో ఉన్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోగలరన్నారు. కార్మికుల భవిష్యత్ భద్రత దృష్ట్యా ఈ నమోదు ప్రక్రియలు అత్యంత ముఖ్యమని, ప్రతి అర్హత కలిగిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తప్పనిసరిగా పాల్గొని ప్రయోజనం పొందాలని డిఆర్వో విజయ కుమార్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నెల్లూరు, ఏప్రిల్ 28 : కార్మికుల సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో, జిల్లాలో పనిచేస్తున్న అన్ని ఔట్‌సోర్సింగ్ కార్మికులు తప్పనిసరిగా ఈఎస్ఐ, ఈపీఎఫ్ నవోదు ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని డిఆర్వో విజయ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కార్మికుడు ఈ-నామినేషన్ దాఖలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ కార్డుల జారీతో పాటు ఈ-నామినేషన్ నమోదు కార్యక్రమం ఏప్రిల్ 29 నుండి ఏప్రిల్ 30 వరకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో ఉన్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోగలరన్నారు. కార్మికుల భవిష్యత్ భద్రత దృష్ట్యా ఈ నమోదు ప్రక్రియలు అత్యంత ముఖ్యమని, ప్రతి అర్హత కలిగిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తప్పనిసరిగా పాల్గొని ప్రయోజనం పొందాలని డిఆర్వో విజయ కుమార్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మనందరం పనిచేయాలి

## -కలెక్టర్ హిమాన్షు శుక్ల



నెల్లూరు, ఏప్రిల్ 28 (ప్రజా సీమ) పర్యావరణ పరిరక్షణకు సమగ్ర కార్యాచరణతో పనిచేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ, వన్యప్రాణి పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి అటవీ భూముల ఆక్రమణలు, అక్రమ రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు.

నగరవనాల నిర్వహణ, వనరుల సమీకరణపై కూడా చర్చ జరిగింది. అటవీ సంరక్షణలో భాగంగా ఎర్రచందనం రక్షణకు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, తీరప్రాంతాల్లో ఒలివ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణ, అటవీ అగ్ని ప్రమాదాల నివారణ వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. పెనుశిల నరసింహ వన్యప్రాణి అభయారణ్యానికి సంబంధించిన ఈకో సెన్సిటివ్ జోన్ జోనల్ మాస్టర్ ప్లాన్ సిద్ధీకరణ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈకో సెన్సిటివ్ జోన్‌లో యూకలిప్టస్ తోటల ప్రతిపాదనలను కూడా పరిశీలించారు. అదేవిధంగా రిజర్వ్ అటవీ ప్రాంతాలకు వెలుపల ఉన్న రెవెన్యూ భూముల్లో పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి జిల్లా టూరిజం మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఉదయగిరిలో క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్ ఏర్పాటు ద్వారా కలప ఆధారిత జీవనోపాధులను ప్రోత్సహించడం, తీరప్రాంతంలో గ్రేట్ గ్రీన్ వాల్ అభివృద్ధి, రిజర్వ్ అటవీ ప్రాంతాలకు వెలుపల ఉన్న తడిబయళ్ల (వెట్‌లాండ్స్)పై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రతిపాదనలు కూడా కలెక్టర్ చర్చించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణయించిన గడువుల్లో పనులు పూర్తి చేయాలని, అటవీ పర్యావరణ చట్టాల అమలులో కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఒలివ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణలో భాగంగా ట్రీ ఫౌండేషన్ రూపొందించిన రెండు అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. "భారత తూర్పు తీరాన్ని తీర్చిదిద్దే మౌన శిల్పులు -- సముద్ర తాబేళ్లు" అనే పోస్టర్‌లో ఆంధ్ర తీరంలో కనిపించే నాలుగు రకాల తాబేళ్ల వివరాలు ఉండగా, "వలల్లో చిక్కుకున్న సముద్ర జీవులను సురక్షితంగా విడుదల చేసే విధానం" అనే పోస్టర్‌లో చేపల వలల్లో చిక్కుకున్న తాబేళ్లు తదితర సముద్ర జీవులను ఎలా రక్షించాలనే అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కె. మహబూబ్ బాషా, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, ఏపీఐఐసీ జెడ్ ఎం శివకుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగ శేఖర్, ట్రీ ఫౌండేషన్ చైర్‌పర్సన్, వ్యవస్థాపకురాలు డా. సుప్రజ ధారిణి, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన భవన నిర్మాణ కార్మికులు అందరూ ఈ పథకంలో సభ్యులుగా చేరండి

## - నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి

నెల్లూరు ఏప్రిల్ 28(ప్రజా సీమ): నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ కోసం ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి,5 లక్షల కంటే ఎక్కువ వ్యయంతో నిర్మించే భవనాల యజమానులు నుండి ఒక శాతం సెస్ వసూలు చేసి ,సెస్ ద్వారా వచ్చిన నిధులను సంక్షేమ బోర్డు కు ఇచ్చి, దాని ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని కొనసాగించింది. అదేవిధంగా రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించింది. అయితే 2019 లో అధికారం లోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులు కోసం గతంలో అమలవుతున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలిపివేసింది. ఈ పథకాన్ని నిలిపివేసి భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో ఉన్న దాదాపు రూ. 450 కోట్ల రూపాయలను దారి మళ్లించింది. దీంతో వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు తమ ప్రయోజనాలను కోల్పోయారు.దీని వలన గత వైసీపీ ప్రభుత్వం లో భవన నిర్మాణ కార్మికులు సహజ మరణానికి వచ్చే సహాయం,ప్రసూతి,పిల్లల పెళ్ళిళ్ళకు అందే సహాయాన్ని కోల్పోయారు. కార్మికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మార్చి 1 2026వ తేదీ న భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ పథకంలో గతములో సభ్యులుగా ఉన్న వారు రూ.60 కట్టి వారి సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలి.కొత్తగా సభ్యులుగా చెరదలసిన వారు రూ.100 కడితే సభ్యత్వం ఇస్తారు.భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు లో సభ్యులుగా ఉన్న వారికి మాత్రమే ఈ పథకాలు



వర్తిస్తాయి. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు లో సభ్యత్వం తీసుకొన్నవారు సహజ మరణం చెందితే వారి కుటుంబ సభ్యులకు రూ.60 వేలు ఆర్థిక సహాయం అందుతుంది. ఈ పథకం క్రింద వివాహం కానీ మహిళలు వివాహం చేసుకుంటే వారికి వివాహ ఖర్చులు క్రింద రూ.20 వేలు అందిస్తారు.అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు ఆడపిల్లలు ఉండి వారికి వివాహం చేస్తే ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున కుటుంబానికి ఇద్దరికి వివాహ ఖర్చులు ఇస్తారు. అదేవిధముగా మహిళా కార్మికులకు ప్రసూతి ఖర్చుల క్రింద ఒక్కొక్క కాన్పుకు రూ.20 వేలు వంతున రెండు కాన్పులకు ఇస్తారు. అదేవిధంగా ఈ పథకంలో సహజ మరణం చెందిన వారికి మట్టి ఖర్చుల క్రింద రూ.20 వేలు ఆర్థిక సహాయం అందుతుంది. భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యత్వం ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలనుకునే వారు, కోసం,కొత్త సభ్యత్వం తీసుకోదలదిన వారు తమ సమీపంలోని తమ సమీపంలోని సచివాలయం లోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా ఈ పథకంలో సభ్యులుగా చేరవచ్చు భవన నిర్మాణ కార్మికులు కోసం ఈ సంక్షేమ పథకాలను పునరుద్ధరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ,ఈ పథకాన్ని అర్హులైన భవన నిర్మాణ కార్మికులు అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

నెల్లూరు ఏప్రిల్ 28 (ప్రజా సీమ): బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం. 303/2021, నమోదైన కేసులో నెల్లూరు పోస్కో కోర్టు, న్యాయమూర్తి సుమ నిందితుడిని దోషిగాతేల్చి శిక్ష విధించారు. ఫిర్యాదు దారు:గండళ్ల కుమారి, పిర్యదు మేరకు బుచ్చి మండలం పోలినాయుడు చెరువులో 2021 ఆగస్టులో 12 తేదీన మధ్యాహ్నం సమయంలో, పోలినాయుడు చెరువు ఎస్టీ కాలనీలో ఈ ఘటన జరిగింది. నిందితుడు తుపాకుల నారాయణ, గ్రామాలలో సైకిల్‌పై బొమ్మలు, చక్కెర మిఠాయిలు, బెలూన్లు అమ్ముతూ తిరుగుతుండేవాడు. అదే రోజు బాధితురాలుమరో చిన్నారి నిందితుడి వద్దకు వెళ్లినప్పుడు, నిందితుడు వారికి బెలూన్లు ఇస్తానని చెప్పి సమీపంలో ఉన్న ఖాళీ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ మరో బాలికను బయట ఉంచి, బాధితురాలిని ఇంటిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనను ఒక సాక్షి గమనించి బాధితురాలి తల్లికి తెలియజేయగా, ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడు అక్కడి నుండి పారిపోవడం గమనించారు. అనంతరం ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈవిచారణ లో నేరం రుజువుకావడంతో నిందితుడి తుపాకుల నారాయణకు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష విధించడం ఐనది.అన్ని ప్రధాన శిక్షలు ఒకేసారి అమలులో ఉంటాయి. జరిమానా చెల్లించని పక్షంలో విధించిన డిఫాల్ట్ శిక్షలు వరుసగాఅమలులో ఉంటాయి..

# పిన్నెల్లి సోదరుల పథకం ప్రకారమే నాపై దాడి: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

అమరావతి ఏప్రిల్ 28(ప్రజా సీమ):వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పథకం ప్రకారమే తన వాహన శ్రేణిపై దాడి జరిగిందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశర్లపాడు వద్ద వైకాపా మూకలు మద్యం సీసాతో దాడి చేసిన ఘటనను ఖండించారు. చీకట్లో కార్లపై దాడులు.. చేతగాని వారు చేయించే పని అన్నారు. దాడులు, హత్యలు చేయించడం పిన్నెల్లి సోదరులకు మామూలేనని వ్యాఖ్యానించారు.

వారి నీచ రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టినా బుద్ధి రాలేదన్నారు. వారి మాటలు నమ్మి ఆ పార్టీ కార్యకర్తలు జీవితాలను పణంగా పెట్టొద్దని హితవు పలికారు. "శాసనసభ్యుడిపై ఆకతాయిలెవరూ దాడులు చేయలేరు. ముమ్మాటికీ పిన్నెల్లి సోదరుల పథకం ప్రకారమే దాడి జరిగింది. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో పిన్నెల్లి లాంటి గుంటనక్కలను ఎంతో మందిని చూశా. మాచర్ల తెదేపా బాధ్యుడిగా బాధ్యతలు తీసుకున్నప్పుడే అన్నింటికీ తెగించి వచ్చా. తాటాకు చప్పుళ్లకు భయపడను. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశానని చెబుతున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.. తాను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు నేను సిద్ధం. పిన్నెల్లి సోదరులు చేసిన అరాచకాలు, దోపిడీలు, అవినీతిని బయట పెడతా. పచ్చని పల్లెల్లో చిచ్చుపెడుతూ రాజకీయ కుట్రలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మాచర్ల నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాం" అని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి తెలిపారు.

# నెట్ జీరో హెల్తీ క్యాంపస్ దిశగా సమగ్ర చర్యలు

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి,ఏప్రిల్ 28(ప్రజా సీమ) :జిల్లాలోని విద్యాసంస్థలు మరియు హాస్టళ్లలో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వారి ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, గిరిజన,బీసీ, మరియు సామాజిక సంక్షేమ హాస్టళ్ల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీడబ్ల్యూఎంఏ (డ్వామా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నెట్ జీరో హెల్తీ క్యాంపస్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.క్యాంపస్‌లలో వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, హరిత వాతావరణం పెంపు వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి విద్యాసంస్థలో మొక్కలు నాటి హరిత వాతావరణాన్ని పెంపొందించాలి. ప్రతి విద్యాసంస్థ,హాస్టల్‌లో రైన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను తప్పనిసరిగా ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించాలని,భూగర్భ జలాల స్థాయిని పెంచే దిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు.హాస్టళ్లలోని కిచెన్ మరియు స్నానశాలల నుండి వచ్చే నీటిని పక్కదారి పట్టించకుండా, మొక్కలకు మళ్లించడం లేదా పునర్వినియోగం చేసేలా చర్యలు చేపట్టాలి. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, జిల్లాలోని విద్యా సంస్థలను పరిశుభ్రమైన,ఆరోగ్యకరమైన మరియు పర్యావరణరహితమైన క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్,డ్వామా పిడి సిహెచ్ నిర్మల దేవి, ఆర్ బ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, విద్యాశాఖ,గిరిజన,బీసీ, మరియు సామాజిక సంక్షేమ హాస్టళ్ల అధికారులు, ప్రభుత్వ కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పాలేటి మంచాలమ్మ (గంగమ్మ) తల్లి తిరుణాల

కమలాపురం,ఏప్రిల్ 28:కమలాపురంమండల పరిధిలోని గొల్లపల్లి చదిపిరాల గ్రామ ల మధ్య వెలసిన శ్రీ పాలేటి మంచాలమ్మ తల్లి గంగమ్మ తల్లి తిరుణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు మంగళవారం ఆలయ 9 వ వార్షికోత్సవ సందర్భంగా అత్యంత వైభవంగా తిరుణాల మహోత్సవం నిర్వహించారు. చదిపిరాల గొల్లపల్లి గ్రామాల మధ్య పొలాలలో ఈ ఆలయం నిర్మించామని ప్రతి సంవత్సరం చదివిపి రాళ్లగొల్లపల్లి గ్రామాలతో పాటు చుట్టు పక్కల గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొం టారని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు పూర్తి చేశారు తిరుణాల సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు దాతల సహకారంతో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కొణతాల చంద్రశేఖర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగాపలు రకాల హోమాలను చేయించారు తిరుణాల సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో మహిళలు చేసిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది అదేవిధంగా ఉదయం నుంచి నిర్వహించిన బండలాగుడు పోటీలలో 10 చేతులు ఎద్దులు పాల్గొన్నారు ఈ పోటీలు నువ్వా నేనా అనే విధంగా పోటాపోటీగా జరిగాయి

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఆరోగ్యం



## మీ నాలుకపై ఇలా కనిపిస్తున్నాయా? బీ కేర్ ఫుల్..క్యాన్సర్ సంకేతమే!

మనకు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చి డాక్టర్ దగ్గరకి వెళ్లాక ఫస్ట్ నాలుక చూపించండి అని డాక్టర్ అడగటం మనకు తెలిసిందే. అయితే వేర్వేరు సమస్యలు ఉన్నాయని మీరు డాక్టర్ దగ్గరకి వెళ్లే నాలుక చూపించమంటారేంటబ్బా అని ఎప్పుడైనా ఆలోచించారా? వాస్తవానికి మీ నాలుక మీ ఆరోగ్యానికి అద్దం లాంటిది. నాలుక రంగు, ఆకారం,ఉపరితలంపై కనిపించే మార్పులు కొన్నిసార్లు మీ శరరం లోపల ఏదో తీవ్రమైన వ్యాధి గురించి హెచ్చరించే సంకేతాలు కావచ్చు. డాక్టర్లు తరచుగా మీ నోరు తెరిచి నాలుకను పరిశీలించడం వెనుక దాగిన కారణం ఇదే. మీ నాలుకలో కనిపించే కొన్ని మార్పులు,అవి ఏ ప్రమాదకర వ్యాధులను సూచిస్తాయో ఇప్పుడు చూద్దాం.

నల్లగా,చిన్న వెంటుక్రల్లా కనబడితే కొన్నిసార్లు మన నాలుక మీద నల్లగా,చిన్న చిన్న వెంటుకల్లా కనిపిస్తే కొందరు కంగారు పడిపోతారు. వాస్తవానికి దీనికి కారణం ఏంటంటే మన నాలుక మీద చిన్న చిన్న మొగ్గల్లాంటి నిర్మాణాలుంటాయి. వీటినే పాపిల్లే అంటారు. కొన్ని సమయాల్లో ఈ పాపిల్లేలు ఎక్కువగా పెరిగిపోతాయి. అప్పుడు వాటి మధ్యలో బ్యాక్టీరియా, ఈస్ట్ వంటి సూక్ష్మజీవులు పేరుకుపోతుంటాయి. ఇవే ఆ నలుపు రంగు,వెంట్రుకల వంటి రూపాన్ని కలిగిస్తాయి. దీనికి చాలా కారణాలుంటాయి. అయితే ప్రధానంగా నోటి పరిశుభ్రత సరిగ్గా లేకోవడం వల్లనే ఇలా అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా స్మోకింగ్ చేసేవారిలో, ఎక్కువ కాలం యాంటీబయాటిక్స్ వాడిన వారిలో లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో కూడా ఇది కనిపించవచ్చు. దీని గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని..ఇది సాధారణంగా ప్రమాదకరమైన పరిస్థితి కాదని.. కానీ ఇలా ఉంటే మాత్రం మీ నోటిని మరింత శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఒకసారి డెంటిస్ట్ ని సంప్రదించడం బెటర్. అంతేకాకుండా స్మోకింగ్ చేసేవారిలో, ఎక్కువ కాలం యాంటీబయాటిక్స్ వాడిన వారిలో లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో కూడా ఇది కనిపించవచ్చు. దీని గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని..ఇది సాధారణంగా ప్రమాదకరమైన పరిస్థితి కాదని.. కానీ ఇలా ఉంటే మాత్రం మీ నోటిని మరింత శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఒకసారి డెంటిస్ట్ ని సంప్రదించడం బెటర్. ఎర్రగా,ఉబ్బెత్తుగా మచ్చ కనిపిస్తే నాలుక మీద చాలా కాలంగా ఒక ఎర్రటి, నునుపైన లేదా కొద్దిగా ఉబ్బెత్తుగా ఉన్న మచ్చ కనిపిస్తే కొంచెం జాగ్రత్తగా ఉండాలి. దీనిని వైద్య పరిభాషలో 'ఎరిత్రోప్లాకియా' అంటారు. ఇది అంత ప్రమాదకరమైనది కాకపోయినా.. కొన్నిసార్లు ఇది క్యాన్సర్ ప్రారంభ లక్షణం అవొచ్చు. కాబట్టి దీన్ని తేలికగా తీసుకోకూడదు. వెంటనే డాక్టర్‌ను కలవడం చాలా ముఖ్యం. సకాలంలో సరైన ట్రీట్మెంట్ తీసుకుంటే భవిష్యత్తులో వచ్చే పెద్ద ప్రమాదాలను తప్పించుకోవచ్చు.

నునుపుగా,మెరిసేలా కనబడుతుంటే నాలుక మీద నునుపుగా,మెరిసేలా అనిపించవచ్చు. నాలుపై ఉండే చిన్న గరుకుదనం తగ్గిపోయి ఒక విధమైన మెరుపు వస్తుంది. మీ శరీరంలో ఐరన్, ఫోలేట్, విటమిన్ %దీ%12 వంటి ముఖ్యమైన పోషకాల కొరత ఉండొచ్చు. మెడికల్ బాషలో ఈ పరిస్థితిని 'ఆట్రోఫిక్ గ్లోసిటిస్' అంటారు. ఇలా మారిన నాలుక ఎర్రగా, కొద్దిగా బాధాకరంగా కూడా ఉండొచ్చు. అంతేకాకుండా ఇది మీ శరీరంలో అలసట, నాడీ సంబంధిత సమస్యలు లేదా రక్తహీనత వంటి ఇతర ఇబ్బందులు కూడా ఉన్నాయని తెలియజేస్తుంది. కాబట్టి వెంటనే ఇలా కనిపిస్తే డాక్టర్ ని సంప్రదించాలి.

## అమృతాన్ని తలపించే దూద్ దులారి..ఈజీగా ఇలా చేసుకోండి

కడుపులో చాలా చల్లగా,మృదువుగా,చూస్తేనే నోరూరిపోయేలా ఉండే దూద్ దులారి ఎప్పుడైనా తిన్నారా? ఇది పాలతో తయారుచేసే ఒక తీపి వంటకం. బాదం, పిస్తా, కిస్ మిస్ డ్రై ఫ్రూట్స్,పండ్లు దీనికి ప్రత్యేకమైన రుచిని,ఆకర్షణీయతను తీసుకొస్తాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే అమృతంలా ఉంటుంది. సాధారణంగా ఈ డెజర్ట్ ని నార్త్ ఇండియాలో ఎక్కువగా పండుగలు,ప్రత్యేక సందర్భాల్లో తయారుచేస్తుంటారు. అయితే దూద్ దులారిని మీ ఇంట్లో సులభంగా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

దూద్ దులారి తయారీకి కావాల్సిన పదార్థాలు -సేమియా -పాలు -ఆయిల్ -ఫ్రెష్ క్రీమ్ -మొక్కజొన్న పిండి -రోజ్ వాటర్ -వెన్నీలా ఎసెన్స్ -బాదం -పిస్తా

-కిస్ మిస్ -ఫ్రూట్ కాక్ టెయిల్ లేదా తాజా పండ్లు

దూద్ దులారి తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద ఓ పెద్ద గిన్నె పెట్టి అందులో ఓ లీటరు బర్రెపాలు పోసి కలుపుతూ మరిగించుకోవాలి. -పాలు రెండు పొంగులు రాగానే అందులో అరకప్పు సేమియా వేసి సేమియాని మెత్తగా ఉడకనివ్వాలి. -సేమియా ఉడికిన తర్వాత అందులో ముప్పావు కప్పు నెస్లే మిల్క్ మెయిడ్(%చీవర్శ్రీవ వీఅశ్రీనిఝఱఎ%)వేశాక మళ్లీ రెండు పొంగులు వచ్చాక అందులో 1 టీస్పూన్ రోజ్ వాటర్, 1 టీస్పూన్ వెన్నీలా ఎసెన్స్ వేసి బాగా కలపండి. -తర్వాత ఒక చిన్న బౌల్ లో 1 టేబుల్ స్పూన్ మొక్కజొన్న పిండి , పావు కప్పు వేడి పాలు పోసి ఉండలు లేకుండా కలిపాక దీనిని స్టవ్ మీద ఉన్న పాలలో పోస్తూ కలుపుకోవాలి.

-4 నిమిషాలకు పాలు చిక్కబడిన తర్వాత అందులో అర కప్పు ఫ్రెష్ క్రీమ్ వేసి బాగా కలపాలి. చిలికిన చిక్కటి పెరుగు మాదిరి ఉండాలి.



-తర్వాత ప్రెజర్ కుక్కర్ ని స్టవ్ మీద నుంచి దించేసి ఓ బౌల్ లో పోసి ఫ్రిడ్జ్ లో కనీసం 2 గంటలు చల్లారనివ్వండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 250%ఎశ్రీ% నీళ్లు పోసి మరిగించాలి. సగం మరిగాక ఇందులో మీకు నచ్చిన ఫ్లేవర్ మార్కెట్ లో దొరికే రెడీమేడ్ జెల్లీ మిక్స్.. అర ప్యాకెట్ వేసి కలపాలి. -జెల్లీ మిక్స్ కరిగిన తర్వాత దాన్ని ఓ ప్లేట్ లోకి తీసుకొని 2 గంటలు పక్కనపెట్టుకోవాలి. తర్వాత దీన్ని మీకు నచ్చిన షేపులో కట్ చేసుకొని పక్కన ఉంచుకోండి. -ఇప్పుడు ఓ చిన్న జల్లెడలో రెడీమేడ్ గా దొరికే 1 కప్పు ఫ్రూట్ కాక్ టెయిల్ లేదా తాజా పండ్ల ముక్కలు(ద్రాక్ష, అరటి, యాపిల్,దానిమ్మ గింజలు) వేసి నీరు దిగాక దీన్ని ఫ్రిడ్జ్ లో ఉంచి దూద్ దులారీ మిశ్రమంలో వేసి కలపాలి. -తర్వాత అందులో కట్ చేసిన బాదం,పిస్తా పలుకులు వేసి కలపండి. తర్వాత ఇందులో జెల్లీలు, అంగూరీ రసగుల్లాలు 15 వేసి బాగా కలపాలి. అంతే దూద్ దులారీ రెడీ. సర్వ్ చేసే ముందు ఇందులో కొద్దిగా కుంకుమ పువ్వు నానబెట్టిన పాలను దానిమీద చల్లితే మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంది.

తెలుగు వంటలు

## వాసనకే కడుపు నిండిపోయే కరివేపాకు పులావ్..ఇలా చేసుకుంటే సూపర్ టేస్ట్



పులావ్ పేరు వింటే నే కొందరికి నోట్లో నీళ్లూరుతుంటాయి. ఇక వానస వస్తే ప్లేటు పట్టుకొని పరిగెత్తా ల్సిందే. అయితే మీరెప్పుడైనా కరివేపాకు పులావ్ తిన్నారా? ఉల్లిపాయ. వెల్లుల్లి లేకుండానే తయారుచేసే కరివేపాకు పులావ్.. సౌతిండియాలో చాలా ఫేమస్,టేస్టీ వంటకం. తక్కువ సమయంలో తయారయ్యే ఈ పులావ్ లో కరివేపాకు ప్రత్యేకమైన సువాసన,రుచి ఉంటాయి. ఇది అందరికీ నచ్చుతుంది. కరివేపాకు పులావ్ ని మీ ఇంట్లోనే సులభంగా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

కరివేపాకు పులావ్ తయారీకి కావాల్సిన పదార్థాలు -శెనగపప్పు -మినపప్పు -ఆయిల్ -ఆవాలు -ఎండుమిర్చి -మిరియాలు -జీడిపప్పు -ఇంగువ -బాస్మతి రైస్.

-నీళ్లు -జీలకర్ర -కరివేపాకు -గరం మసాలా.

కరివేపాకు పులావ్ తయారీ విధానం -ముందుగా ఒకటిన్నర కప్పు బాస్మతి బియ్యాన్ని శుభ్రంగా రెండుసార్లు కడిగి కనీసం 20 నిమిషాలు నానబెట్టుకోవాలి.

-ఇప్పుడు పులావ్ చేసే గిన్నెను లేదా ప్రెజర్ కుక్కర్ ని స్టవ్ మీద పెట్టి అందులో కొద్దిగా ఆయిల్ వేసి వేడయ్యాక ఇందులో ఒకటిన్నర టేబుల్ స్పూన్ పచ్చి శెనగపప్పు, ఒకటిన్నర టేబుల్ స్పూన్ మినపప్పు వేసి అవి బంగారు గోధుమ రంగులోకి వచ్చేదాకా వేయించాలి. -తర్వాత అందులో 1 టీస్పూన్ ఆవాలు, 4 ఎండుమిర్చి, కొద్దిగా మిరియాలు, 1 టీస్పూన్ జీలకర్ర,చిటికెడు ఇంగువ వేసి వేయించాక ఇందులో 1 కప్పు కరివేపాకు, 15 జీడిపప్పు వేసి 1 నిమిషం పాటు వేయించుకోవాలి. జీడిపప్పు బంగారు రంగులోకి మారేదాకా వేయించాలి. కరివేపాకును నూనెలో వేయించడం వల్ల దాని సువాసన పులావ్ కి పట్టుకుంటుంది. -తర్వాత ఇందులో శుభ్రంగా కడిగిన ఒకటిన్నర కప్పు బాస్మతి బియ్యం,కొద్దిగా గరం మసాలా,రుచికి సరిపడా ఉప్పు,3 కప్పుల నీళ్లు పోసి బాగా కలిపి మంటను మీడియంలో పెట్టి 2 విజిల్స్ వచ్చేదాకా ఉడికించుకోవాలి. -తర్వాత మూతీసి అందులో కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం,కొత్తిమీర తరుగు వేసి కలుపుకోవాలి. అంతే కరివేపాకు పులావ్ రెడీ. దీనిని పెరుగు,రైతా లేదా మీకు నచ్చిన కూరతో కలిపి తింటుంటే ఆ మజానే వేరే లెవల్ లో ఉంటుంది.

## గుజరాత్ స్పెషల్ 'ఖఖ్రా' ఎప్పుడైనా తిన్నారా? భలే ఉంటదబ్బా..ఎలా చేసుకోవాలంటే..



మనదేశంలోని గుజరాత్ పరిశ్రమలకే కాదండోయ్ వంటకాలకు కూడా ప్రసిద్ధే. కొన్ని గుజరాతీ వంటకాలు వరల్డ్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాయి. అలాంటి వాటిల్లో ఖాఖ్రా ఒకటి. దీనిని రోటీ,చపాతీ మాదిరి తయారుచేస్తారు..కానీ చాలా పల్చగా కాల్చి,క్రిస్పీగా చేస్తారు. ఖఖ్రా చాలా సులభంగా జీర్ణమయ్యే ఆహారం కూడా. దీనిని బ్రేక్ ఫాస్ట్ లోకి లేదా ప్రయాణాల్లో తినడానికి అనువుగా ఉంటుంది. గుజరాతీ స్టైల్ లో ఖఖ్రాని మీ ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఖఖ్రా తయారీకి కావలసిన పదార్థాలు ధనియాల పొడి - 1 టీస్పూన్ జీలకర్ర పొడి - 1/2 టీస్పూన్ నువ్వులు - 1 టేబుల్ స్పూన్ గోధుమ పిండి - 2 కప్పులు శెనగ పిండి (బేసన్) - 1/4 కప్పు నూనె - తగినంత ఉప్పు - రుచికి తగినంత నీరు - పిండి కలపడానికి తగినంత పసుపు పొడి - 1/4 టీస్పూన్ కారం పొడి - రుచికి తగినంత వాము - 1/2 టీస్పూన్ కసూరి మేథీ- 1 టేబుల్ స్పూన్ నలిపినది.

ఖఖ్రా తయారీ విధానం -ఖఖ్రా తయారీకోసం ముందుగా ఒక పెద్ద గిన్నెలో గోధుమ పిండి, శెనగ పిండి వేయండి. ఇందులో కొద్దిగా నూనె, పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, నువ్వులు, వాము, కసూరి మేథీ,ఉప్పు వేసి అన్నీ బాగా కలిసేలా చేతితో కలపాలి. -కొద్ది కొద్దిగా నీరు పోస్తూ మెత్తని పిండి ముద్దలా కలపండి. పిండి మరీ మెత్తగా లేదా గట్టిగా ఉండకూడదు. చపాతీ పిండిలా ఉండాలి.

-పిండిని తడి గుడ్డతో కప్పి 15-20 నిమిషాలు నాననివ్వండి. -నానిన పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసుకోండి. నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేస్తే సరిపోతుంది. -ఒక ఉండను తీసుకొని పొడి పిండిలో అద్ది చపాతీ కర్రతో వీలైనంత పలుచగా రోటీలా ఒత్తండి. ఖఖ్రా ఎంత పలుచగా ఉంటే అంత క్రిస్పీగా వస్తుంది.-తర్వాత స్టవ్ మీద పెనం వేడి చేసి ఒత్తిన ఖాఖ్రాను వేడి పెనం మీద వేయండి. ఒక వైపు కొద్దిగా కాలిన తర్వాత దానిని తిప్పి రెండో వైపు కూడా కొద్దిగా కాల్చండి. -ఇప్పుడు ఒక గుడ్డ లేదా కాటన్ క్లాత్ తీసుకొని ఖఖ్రాను నెమ్మదిగా నొక్కండి. ఇలా చేయడం వల్ల ఖఖ్రా సమానంగా కాలుతుంది, క్రిస్పీగా మారుతుంది. -రెండు వైపులా బంగారు రంగు వచ్చే వరకు, క్రిస్పీగా మారే వరకు కాల్చి దించేయాలి. అంతే గుజరాత్ స్పెషల్ ఖఖ్రా రెడీ. దీనిని మీకు నచ్చిన పచ్చడి, పెరుగు, వెన్నతో కలిపి తింటే అద్భుతంగా ఉంటుంది.

# సినిమా న్యూస్



## టాలీవుడ్ హీరో ఇంట మొదలైన పెళ్లి సందడి

టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఇంటివాడు కాబోతున్నారు. తన ప్రియురాలు కావ్య రెడ్డితో కలిసి ఏడడుగులు వేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే వీరి ఇంట్లో పెళ్లి వేడుకలు అట్టహాసంగా మొదలయ్యాయి. నేడు జరిగిన 'పెళ్లి కొడుకు' ఫంక్షన్‌లో శ్రీనివాస్ ధరించిన లగ్జరీ అవుట్ ఫిట్స్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. వేద మంత్రాలు, సనాతన ధర్మం ప్రతిబింబించేలా సాగుతున్న ఈ పెళ్లి సందడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..


బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డిల వివాహ వేడుకకు ముహూర్తం దగ్గర పడటంతో ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. నేడు జరిగిన పెళ్లి కొడుకు ఫంక్షన్ ఎంతో సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ వేడుకలో శ్రీనివాస్ ఎంతో ఉత్సాహంగా కనిపిస్తూ, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా దిగిన ఫోటోలు చూస్తుంటే బెల్లంకొండ ఇంట పెళ్లి సందడి ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతోంది. శ్రీనివాస్ – కావ్యల పెళ్లి కేవలం ఒక వేడుకగానే కాకుండా, ఆధ్యాత్మిక భావనతో జరగనుంది. ఏప్రిల్ 29వ తేదీ రాత్రి 11:13 గంటలకు తిరుమల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో వీరి వివాహం అత్యంత వైభవంగా జరగబోతోంది. ఇక హంగూ ఆర్భాటాల కంటే కూడా సనాతన ధర్మాన్ని గౌరవిస్తూ, వేద మంత్రాల సాక్షిగా ఈ జంట తమ వైవాహిక జీవితాన్ని ప్రారంభించబోతుండటం విశేషం. సాంప్రదాయం మరియు లగ్జరీ కలయిక: ఈ పెళ్లి కోసం డిజైనర్ శ్రవణ్ కుమార్ ప్రత్యేకంగా దుస్తులను రూపొందించారు. పెళ్లి కొడుకు ఫంక్షన్‌లో శ్రీనివాస్ ధరించిన లగ్జరీ ట్రెడిషనల్ వేర్ హైలైట్‌గా నిలిచింది.



మన తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ అవుట్ ఫిట్స్‌లో హీరో మెరిసిపోతున్నారు. కొత్త తరం జంట అయినప్పటికీ, మన ఆచారాలకు విలువనిస్తూ వీరు ప్లాన్ చేసుకున్న విధానాన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు.

తిరుమలలో పెళ్లి ముగిసిన తర్వాత, హైదరాబాద్‌లో మే1వ తేదీన భారీ రిసెప్షన్ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్‌కు చెందిన అగ్ర సినీ ప్రముఖులు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రాజకీయ నాయకులు భారీగా హాజరు కానున్నారు. ఇక తన శ్రేయోభిలాషులందరి సమక్షంలో ఈ కొత్త జంట తమ సంతోషాన్ని పంచుకోనుంది. సోషల్ మీడియాలో ట్రెండింగ్: ఈ జంటను అభిమానులు చూతీఊఅఅఝుయిఝుఝుజఝుఝుఎ అని ప్రేమగా పిలుచుకుంటున్నారు. ఇక ఎప్పటి నుంచో ప్రేమలో ఉన్న ఈ జంట ఇప్పుడు పెద్దల అంగీకారంతో ఒక్కటవుతుండటం చూసి టాలీవుడ్ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పెళ్లి పనులతో బిజీగా ఉన్న బెల్లంకొండ ఫ్యామిలీ, అతిథులందరికీ రాజభోగం లాంటి విందును సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన కెరీర్‌లో మంచి జోరు మీద ఉన్న సమయంలోనే జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నారు.

## అడివి శేష్ జర్నలిస్ట్‌గా రివ్యూస్ రాయాలనుకున్నారా?




టాలీవుడ్ హండ్రెస్ పర్సెంట్ స్ట్రైక్ రేట్‌తో వరుస సక్సెస్‌లని సాధించడం చాలా కష్టం. కానీ యంగ్ హీరో మాత్రం యంగ్ హీరోల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైక్ రేట్‌తో సూపర్ హిట్‌లు, బ్లాక్ బస్టర్లని తన ఖాతాలో వేసుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఇండస్ట్రీలో హీరోగా, రైటర్‌గా మంచి బ్రాండ్‌ని క్రియేట్ చేసుకున్న అడివి శేష్ రీసెంట్‌గా –డెకాయిట్– మూవీతో ప్రేక్షకుల ముందుకు రావడం తెలిసిందే. మేజర్‌తో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకున్న తరువాత కొంత గ్యాప్ తీసుకున్నారు.

మళ్లీ మంచి కథతో ప్రేక్షకుల్ని అలరించాలన్న పట్టుదలతో మూడేళ్ల విరామం తరువాత –డెకాయిట్– మూవీతో ప్రేక్షకుల ఉందుకొచ్చారు. –ఏ లవ్ స్టోరీ– అనే క్యాప్షన్‌తో ఏప్రిల్ 10న విడుదలైన ఈ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే మంచి టాక్‌ని సొంతం చేసుకుని సూపర్ హిట్ అనిపించుకుంది. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీలోని కీలక పాత్రల్లో అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, ఆమీర్ ఖాన్ మేనకోడలు జైన్ మేరీ ఖాన్, అతుల్ కులకర్ణి నటించారు. ఓ దొంగ నేపథ్యంలో సాగే మనసుకు హత్తుకునే లవ్ స్టోరీగా రూపొందిన ఈ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుని అడివి శేష్‌కు హీరోగా, రైటర్‌గా మంచి పేరు తెచ్చి పెట్టింది. ఈ సందర్భంగా ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ హీరో అడివి శేష్ ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టాడు. ఇండస్ట్రీలోకి రావడానికి ముందు అడివి శేష్ ఫిల్మ్ క్రిటిక్‌గా, రివ్యూ రైటర్‌గా వర్క్ చేయాలనుకున్నారట. అదే విషయాన్ని తాజాగా వెల్లడించి సర్ ప్రైజ్ చేశారు.

ఇప్పుడైతే ఇండస్ట్రీలోకి వచ్చాను. సినిమాలు వర్కవుట్ అయ్యాయి అంతా ఓకే. కానీ ఇండస్ట్రీలోకి ప్రవేశించడానికి ముందు నేను ఒక జర్నలిస్ట్‌గా సినిమా రవ్యూ రాస్తానని ఓ వెబ్ సైట్ వారికి ఇ మెయిల్ కూడా పంపించాను. దానికి వారు రెస్పాండ్ కాలేదు– అన్నారు. అప్పట్లో తెలుగు సినిమాల జూక్ బాక్స్‌లు సదరు వెబ్ సైట్ వారు పోస్ట్ చేస్తుండే వారు. 25 ఏళ్ల క్రితం ఖుషి, యువకుడు, మురారి వంటి సినిమాల పాటల్ని అక్కడి నుంచే వినే వాడిని– అంటూ చెప్పుకొచ్చారు. అంటే అడివి శేష్ హీరో కాక ముందు యంగ్ ఏజ్‌లోనే రివ్యూస్ రాయాలని ట్రై చేశారని తెలుస్తోంది. అప్పుడే సినిమాలపై మంచి నాలెడ్జ్ పెంచుకున్నారన్నమాట. ఆ నాలెడ్జే అడివి శేష్‌ని సినిమాల్లోకి ప్రవేశించడానికి ప్రధాన కారణం అయినట్టుగా స్పష్టమవుతోంది. ఆ నాలెడ్జ్ ఉంది కాబట్టే అడివి శేష్ తను నటించే సినిమాలకు హీరోగానే కాకుండా రైటర్‌గానూ వర్క్ చేస్తూ సక్సెస్‌లు సాధిస్తున్నారు అని అంతా కామెంట్‌లు చేస్తున్నారు.


## హైకోర్టులో అషురెడ్డి పిటిషన్.. నెక్ట్స్ ఏం జరగనుంది?



బిగ్ బాస్ ఫేమ్, నటి అషురెడ్డి చుట్టూ ఆర్థిక మోసం ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. తనపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలని కోరుతూ తాజాగా ఆమె తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం కొత్త మలుపు తీసుకొచ్చింది. లండన్ లో పనిచేస్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ను పెళ్లి పేరుతో నమ్మించి సుమారు రూ.9.35 కోట్ల వరకు మోసం చేశారన్న ఆరోపణలపై హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం తెలిసిందే. ఆ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధమని అషు రెడ్డి తన క్వాష్ పిటిషన్ లో పేర్కొన్నారు. తన వెర్షన్ ను తీసుకోకుండా, ఏకపక్షంగా పోలీసులు కేసు నమోదు చేశారని ఆమె ఆరోపించారు. తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, తన ప్రతిష్ట దెబ్బతీయడానికే ఆ కేసు పెట్టారని పేర్కొన్నారు. వెంటనే ఆ కేసు విచారణపై స్టే విధించాలని, తదుపరి చర్యల నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టును కోరారు. ఇక పోలీసుల దర్యాప్తు తీరుపై కూడా అషురెడ్డి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కనీసం తన వివరణ తీసుకోకుండా కేసు నమోదు చేయడం న్యాయపరంగా సరైంది కాదని వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆమె పిటిషన్ ను త్వరలో విచారించే అవకాశం ఉంది. కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదానిపై ఆసక్తి నెలకొంది. అదే సమయంలో కేసును పోలీసులు అత్యంత సీరియస్ గా తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధితుడిగా చెప్పుకుంటున్న ఎన్నారై సమర్పించిన ఆధారాలను అధికారులు పరిశీలిస్తున్నారట. ముఖ్యంగా భారీ మొత్తంలో జరిగిన ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించారు. బ్యాంకు ఖాతాలు, నగదు బదిలీలు, బంగారం కొనుగోళ్లు వంటి విషయాలపై సాక్ష్యాలను సేకరిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్ షేక్ పేట్ కు చెందిన యెనుముల సత్య నారాయణ కుమారుడు ధర్మేంద్ర లండన్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. 2018లో భారత్ కు వచ్చిన సమయంలో అతనికి అషురెడ్డితో పరిచయం ఏర్పడింది. తాను అమెరికాలో చదువుకుని సినిమాల్లో అవకాశాల కోసం హైదరాబాద్ కు వచ్చానని చెప్పి అతనికి దగ్గరయ్యిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తర్వాత ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి, వివిధ ఆర్థిక అవసరాల పేరుతో డబ్బులు తీసుకుందని ఆరోపించారు. కారు, బంగారం, ఫ్లాట్లు, ఇతర ఆస్తులు కొనుగోలు చేయించి, అవన్నీ తన పేరిటే రిజిస్ట్రేషన్ చేయించుకుందని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లి జరగబోతోందని నమ్మించి, చివరికి వివాహాన్ని వాయిదా వేస్తూ వచ్చిందని చెప్పారు.

2025 వరకు మొత్తం రూ.9.35 కోట్ల విలువైన నగదు, సుమారు ఐదు కిలోల బంగారం, ఫ్లాట్లు, వాహనాలు తీసుకుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదనంగా అషురెడ్డి సోదరి కూడా రూ.50 లక్షలు తీసుకుందని ఆరోపించారు. పలుమార్లు వివరణ కోరినా, చివరికి పెళ్లికి నిరాకరించిందని బాధితుడి కుటుంబం ఆరోపిస్తోంది. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆ కేసు న్యాయస్థానం పరిధిలో ఉండగా, హైకోర్టు తీర్పు ఏమిటన్న దానిపై అందరి దృష్టి నిలిచింది.

## అదాశర్మకు 'ది కేరళ స్టోరి' రేంజు మళ్లీ ఎప్పుడు?



భారతీయ చిత్ర పరిశ్రమలో –ది కేరళ స్టోరీ– సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఆ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అదా శర్మ.. నటిగా తనలోని సత్తాను నిరూపించుకుంది. ఆ బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ట్యాలెంటెడ్ బ్యూటీకి భారీ మైలేజ్ లభించినా.. కెరీర్ పరంగా ఆశించిన స్థాయిలో తదుపరి విజయాలు నమోదు కాలేదు. ఇటీవల ఓ మూడు ప్రాజెక్టుల్లో నటించినా ది కేరళ స్టోరి రేంజులో ప్రభావం చూపకపవడం నిరాశపరిచింది. అదాలో ప్రతిభకు కొదవలేకపోయినా.. సరైన ప్రాజెక్టులు పడక రేసులో వెనుకబడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న తరుణంలో.. తాజాగా ఒక ఆసక్తికర ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జాతీయ ఉత్తమ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌తో కలిసి అదా శర్మ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ –గవర్నర్: ది సైలెంట్ సేవియర్–. ఈ చిత్రానికి సంబంధించిన సరికొత్త క్యారెక్టర్ పోస్టర్లను చిత్ర యూనిట్ ఇటీవల విడుదల చేసింది. మనోజ్ బాజ్‌పాయ్ వంటి అగ్ర నటుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదా శర్మకు కెరీర్ పరంగా గొప్ప అవకాశమని చెప్పాలి. ఈ చిత్రం 12 జూన్ 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా కథాంశం భారతదేశ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో సాగే ఒక తీవ్రమైన పోరాటంగా కనిపిస్తోంది. –ఇది ఒక యుద్ధం.. సైన్యాలు లేని యుద్ధం. దేశాన్ని పతనం కాకుండా కాపాడిన ఒకే ఒక్క వ్యక్తి కథ– అంటూ విడుదల చేసిన ట్యాగ్ లైన్లు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. –నేను విఫలమైతే.. భారతదేశం విఫలమవుతుంది– వంటి సంభాషణలు ఈ చిత్రం ఎంతటి ఉత్కంఠభరితమైన డ్రామాతో సాగుతుందో అర్థమయ్యేలా చెబుతోంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma